# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 288, | పేజీలు -12 | ఆదివారం - 24 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం

భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు... జైశంకర్ కీలక వ్యాఖ్యలు

### భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వాదనల ఖండన




- ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన విదేశాంగ మంత్రి జైశంకర్
- 50 ఏళ్లుగా ఇదే భారత విధానమని స్పష్టీకరణ
- దేశ ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది

## వాట్సాప్‌లో పెళ్లి పిలుపు.. క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ!...

# కొత్త స్కామ్‌తో జాగ్రత్త!

పెళ్లి పత్రికల పేరుతో వాట్సాప్‌లో కొత్త తరహా సైబర్ మోసాలు




మహారాష్ట్రలో ప్రభుత్వ ఉద్యోగి ఖాతా నుంచి రూ.1.90 లక్షలు చోరీ

ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేయించడమే నేరగాళ్ల లక్ష్యం

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు

# ప్రధాని మోదీ భారీ టార్గెట్

రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు




ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన

గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

## కిషన్ రెడ్డి డిమాండ్

కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ

రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ




హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని మిగతా.. 2లో

# తెలంగాణలో స్థానిక సమరం...

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
- బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
- పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం
- ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి దిగాలని అధికార పార్టీ యోచన




హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది. రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది. గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.




## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

పొన్నం ప్రభాకర్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు..

### ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి లక్షల క్యూసెక్కుల నీరు

కర్ణాటక, మహారాష్ట్రలలో భారీ వర్షాలతో కృష్ణానదికి పోటెత్తిన వరద




జూరాల ప్రాజెక్టు నుంచి వచ్చిన నీటిని వచ్చినట్టే వదులుతున్న అధికారులు

ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వెళుతున్న 3 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు




## ఓట్ల చోరీ .. ప్రచార లోగో ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు.



# హైదరాబాద్ వచ్చేయండి..

- ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం
- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్
- భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం మిగతా.. 2లో

## "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని

# భూస్థాపితం చేయాలి

### పెద్దాపురం సభలో చంద్రబాబు ఫైర్

పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన

వైసీపీ చేసేవి విష రాజకీయాలంటూ విమర్శలు

ఫేక్ ప్రచారాలే వైసీపీ సిద్ధాంతం అని ఆగ్రహం

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు




అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారాలు, రౌడీయిజం, తప్పుడు విధానాలనే సిద్ధాంతాలుగా చేసుకుని పనిచేస్తోందని, వారిది విషపూరిత రాజకీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దాపురంలో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో వైసీపీ అనుసరించిన కుట్రపూరిత రాజకీయాలను పది కీలక సంఘటనలతో ప్రజల ముందుంచారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనా వైసీపీ తీరు మారలేదని, 'అరుంధతి' సినిమాలో భూతంలా 'నిన్ను వదల బొమ్మాళీ' అంటూ మళ్లీ ప్రజలను పీడించేందుకు ప్రయత్నిస్తోందని, అలాంటి పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత 10 ఏళ్లలో జరిగిన ఓ 10 ఘటనలు మీకు చెబుతాను. వాటి ద్వారా మన రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోండి.

1. వివేకా హత్య కేసు: బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ.. అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారా లేదా? 2. కోడి కత్తి డ్రామా: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఎలా ఆడారో....అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరు గుర్తుతెచ్చుకోవాలి. దీన్ని మిస్టరీగా మార్చారు.

3. గులకరాయి దాడి: సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.

4. డయాఫ్రమ్ వాల్: అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై...ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.

5. పింఛన్ల నిలిపివేత: 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటి కెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. మండుటెండల్లో 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.

6. సింగయ్య మృతి: పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారంటే ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి. మిగతా.. 2లో

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా..

## నేనెందుకు రాజీనామా చేయాలి?: సిద్ధరామయ్య

ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్




బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న

చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ

# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

ఆలోచనా విధానం మారితేనే స్వర్ణాంధ్ర సాధ్యమన్న సీఎం

అక్టోబర్ 2 నాటికి మున్సిపాలిటీలలో చెత్త పూర్తి తొలగింపునకు హామీ

గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, తొలగింపును గాలికొదిలేసిందని విమర్శ

పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన

సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపామని వెల్లడి

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని స్పష్టం




అమరావతి: రాష్ట్ర ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రమైన ఆలోచనలతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' మిగతా.. 2లో




## మోదీ చైనా, జపాన్ పర్యటనల షెడ్యూల్ ఖరారు...

- ఈ నెల 29 నుంచి ప్రధాని మోదీ విదేశీ పర్యటన
- జపాన్, చైనా దేశాల్లో నాలుగు రోజుల పాటు పర్యటన
- ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చైనాకు వెళ్లనున్న మోదీ
- జపాన్ కొత్త ప్రధాని ఇషిబాతో తొలి సమావేశం

## మోదీ చైనా, జపాన్ పర్యటనల షెడ్యూల్ ఖరారు...

ఢిల్లీ: ఏడేళ్ల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. అమెరికాతో భారత్‌కు గ్యాప్ పెరిగిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెలాఖరులో జపాన్, చైనా దేశాల్లో ఆయన నాలుగు రోజుల పాటు అధికారికంగా పర్యటించనుండగా, ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో మోదీ చైనాలో పర్యటిస్తారు. అక్కడ తియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఏడేళ్ల క్రితం 2018లో కింగ్‌డావోలో జరిగిన ఎస్‌సీవో సదస్సు కోసం మోదీ చివరిసారిగా చైనా వెళ్లారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకునే ప్రయత్నాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పర్యటనకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ వంటి కీలక నేతలు కూడా పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జపాన్ వెళ్తారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. ఇది ప్రధాని మోదీకి 8వ జపాన్ పర్యటన కాగా, ఆ దేశ నూతన ప్రధాని ఇషిబాతో జరగనున్న తొలి శిఖరాగ్ర సమావేశం కావడం విశేషం. ఈ 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల అధినేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి కీలక రంగాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత పటిష్టం కానున్నాయి.

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?: సిద్ధరామయ్య

కర్ణాటక: బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు అక్కడి ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధర రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో ఐపీఎల్ టైటిల్ గెల్చుకున్న గుజరాత్ టైటాన్స్ జట్టు కరోనా పీక్ స్టేజీలో ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుందని, అందులో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాల పేరుతో భారీగా జనం గుమిగూడినా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు.. ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి లక్షల క్యూసెక్కుల నీరు

అమరావతి: ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. నదికి వరద పోటెత్తడంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా నీరు వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు ఉన్న 37 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులోకి 3,77,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, అధికారులు దాదాపు అంతే స్థాయిలో అంటే 3,69,874 క్యూసెక్కుల నీటిని 37 గేట్లు, విద్యుత్ కేంద్రం నుంచి కాలువల ద్వారా కిందకు వదులుతున్నారు. ఈ సీజన్‌లో జూరాల గేట్లు ఎత్తడం ఇది పదోసారికి పైగా కావడం గమనార్హం. జూరాల నుంచి విడుదలైన వరద నీరు శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు కూడా 8 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణానది పరవళ్లు తొక్కుతుండటంతో, ఈ జలదృశ్యాన్ని వీక్షించేందుకు పర్యాటకులు శ్రీశైలానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్, పులిచింతల మీదుగా ప్రకాశం బ్యారేజీ వరకు కృష్ణా నదిపై ఉన్న అన్ని ప్రధాన ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తి ఉంచారు. వరద ఉద్ధృతిని నియంత్రించేందుకు ఎక్కడికక్కడ నీటిని దిగువకు వదులుతున్నారు. ఫలితంగా, ప్రకాశం బ్యారేజీ నుంచి సుమారు 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు నేరుగా సముద్రంలో కలిసిపోతోంది.

# "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలి

7. వీడియో మార్ఫింగ్: జనం తనకోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి మిక్స్ చేసి చూపించారు.

8. మునిగింది రాజధాని కాదు...వైసీపీ: రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ...అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు...విష ప్రచారంలో వైసీపీ మునిగిపోయింది. రాజకీయంగాను పూర్తిగా మునిగిపోతుంది.

9. పెట్టుబడులు వద్దంటూ లేఖలు: తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు. 10. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు: ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు,పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే...4 లక్షల పింఛన్లు తీసేశారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అలాంటి వారి పింఛన్లు తొలగిస్తాం. ఇదీ... వైసీపీ నీచ రాజకీయం....ఇవి కేవలం 10 ఉదాహరణలు మాత్రమే. వాళ్ల రాజకీయం ఏంటో...వాళ్ల పోకడలు, విషపు ఆలోచనలు ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి... 2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. మీరంతా పాతాళానికి తొక్కేసినా అరుంధతి సినిమాలో బూతం "నిన్ను వదల బొమ్మాళీ వదల" అంటూ వెనుక పడినట్లు మళ్లీ బయటకు వస్తున్నారు. పూర్తిగా భూ స్థాపితం చేయాల్సిందే... అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతుంటే, నాలుగు లక్షల పింఛన్లు తీసేశారంటూ మరో దుష్ప్రచారానికి తెరలేపారని అన్నారు. "వారి హయాంలో వేలమంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వాటిని మాత్రమే తొలగిస్తాం. అర్హులైన ఒక్కరి పింఛను కూడా తీసేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఒక తప్పుడు పోస్టు పెట్టడం, దాన్ని తమ అనుకూల మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయమని చంద్రబాబు విమర్శించారు. తమది అభివృద్ధి, సంక్షేమం, విజన్‌తో కూడిన రాజకీయమైతే, వైసీపీది అనర్థం, సంక్షోభం, క్రిమినల్ రాజకీయమని అభివర్ణించారు. ఇలాంటి పార్టీ రాష్ట్రానికి అవసరం లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు.. బీఆర్ఎస్‌కు ప్లస్?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయని సంజయ్. దీంతో, సంజయ్‌కు నోటీసులు ఇస్తారా? లేదా? అని స్థానికంగా చర్చ నడుస్తోంది.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

మొదటి పేజి తరువాయి

ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సభలో పాల్గొన్న ఆయన, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదని, చెత్త నుంచి కూడా సంపదను సృష్టించవచ్చని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తుచేశారు. అపరిశుభ్రత కారణంగానే అంటువ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందే తప్ప, దానిని తొలగించే బాధ్యతను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. "ప్రజారోగ్యాన్ని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మారుస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడంతో పాటు, ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే విధానాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. సంపద సృష్టించి, ప్రజల ఆదాయాన్ని పెంచడం తమ ప్రభుత్వానికి తెలుసని చంద్రబాబు అన్నారు. "అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే అవి ఎక్కువ కాలం నిలవవు. సూపర్ సిక్స్ అసాధ్యమన్న వారి విమర్శలను తిప్పికొట్టి, దానిని సూపర్ హిట్‌గా మార్చాం" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు జమ చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని 40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు. "ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష" అని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## బాబు సర్కార్ అప్పులు.. కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళ వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరిగిపోవడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగిపోతున్నాయి. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08% మాత్రమే పెరిగాయి. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04% పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02% ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08% దగ్గరే ఎందుకు ఆగిపోయింది?, గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంది. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39% మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు మాత్రమే. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు అప్పు చేసింది.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం: షర్మిల

అమరావతి: రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొంటున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని, అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ఆయన మంత్రిని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని అన్నారు. బీజేపీ ఎంపీలం అయినప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల ఆరోపించారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ. 5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కనీసం రూ. 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని విమర్శించారు. జవహర్ నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని అన్నారు.

## అధికారిక లాంఛనాలతో సురవరం అంతిమయాత్ర... రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్: సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్రను అధికార లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆయన ఆదేశించారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం నిన్న రాత్రి గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. నేడు ఉదయం 9 గంటలకు గచ్చిబౌలి కేర్ ఆసుపత్రి నుంచి సురవరం భౌతికకాయాన్ని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌కు తరలిస్తారు. అక్కడ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. మధ్యాహ్నం 3 గంటలకు మఖ్దూం భవన్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమయాత్ర కొనసాగుతుంది. ఊరేగింపు ప్రారంభానికి ముందు ప్రభుత్వ లాంఛనాలతో పోలీసులు ఆయన పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పిస్తారు. సాయంత్రం 5 గంటలకు వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం సురవరం పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు పలు పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉంది.

## పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మే నెలలో భారత్-పాక్ మధ్య నాలుగు రోజుల పాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని తేల్చిచెప్పారు. "పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970ల నుంచి, అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది" అని జైశంకర్ అన్నారు. భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా-పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జైశంకర్, దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. "రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది" అని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు, ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. "రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వరని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం" అని జైశంకర్ గట్టిగా చెప్పారు.

## వాట్సాప్‌లో పెళ్లి పిలుపు.. క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ!... కొత్త స్కామ్‌తో జాగ్రత్త!

ఢిల్లీ: టెక్నాలజీ పెరిగేకొద్దీ సైబర్ నేరగాళ్లు కూడా కొత్త పంథాల్లో రెచ్చిపోతున్నారు. వివాహ శుభలేఖ పంపినట్లు నమ్మించి, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఓ కొత్త తరహా మోసం ఇప్పుడు కలకలం రేపుతోంది. మహారాష్ట్రలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి మోసంలో చిక్కుకొని ఏకంగా రూ.1.90 లక్షలు పోగొట్టుకున్నారు. ఈ ఘటన సైబర్ మోసాల తీవ్రతకు అద్దం పడుతోంది. మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి వాట్సాప్‌లో గుర్తుతెలియని నంబర్ నుంచి ఓ సందేశం వచ్చింది. "ఆగస్టు 30న మా వివాహం, తప్పకుండా రండి. ఆనందం అనే గేట్లు తెరిచే తాళం ప్రేమే" అంటూ ఆకర్షణీయమైన మాటలతో పాటు ఓ ఫైల్‌ను జతచేశారు. దాన్ని పెళ్లి పత్రిక అనుకుని భావించిన బాధితుడు ఏమాత్రం ఆలోచించకుండా క్లిక్ చేశాడు. అది ప్రమాదకరమైన ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైల్ కావడంతో, అది ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయింది. వెంటనే సైబర్ నేరగాళ్లు ఆయన ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఫోన్‌లోని గ్యాలరీ, కాంటాక్టులు, బ్యాంకు యాప్‌ల వివరాలను సేకరించి, క్షణాల్లో ఆయన బ్యాంకు ఖాతా నుంచి రూ.1.90 లక్షలను వేరే ఖాతాకు బదిలీ చేసేశారు. డబ్బులు పోయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే హింగోలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. గత ఏడాది నుంచి ఇలాంటి 'వెడ్డింగ్ ఇన్విటేషన్ స్కామ్‌లు' ఎక్కువయ్యాయని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నేరగాళ్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. పీడీఎఫ్ ఫైల్స్ మాదిరిగా కనిపించేలా ఏపీకే ఫైల్స్‌ను పంపి, వాటిని డౌన్‌లోడ్ చేయగానే ఫోన్‌ను హ్యాక్ చేస్తున్నారు. తద్వారా డబ్బులు దొంగిలించడం లేదా వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడే ప్రమాదం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫైల్స్‌ను, ముఖ్యంగా '.apk' ఎక్స్‌టెన్షన్‌తో ఉన్నవాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదు. లి సందేశం తెలిసిన వారి నుంచి వచ్చినా, ఫైల్ డౌన్‌లోడ్ చేసే ముందు వారికి ఫోన్ చేసి నిర్ధారించుకోవడం సురక్షితం. ఏదైనా ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఫోన్‌లో "ప్రమాదకరమైన ఫైల్" అని హెచ్చరిక వస్తే, వెంటనే ఆ ప్రక్రియను ఆపేయాలి. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

ఢిల్లీ: భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం'' అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్ ఏఐ' భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

## మాజీ ఎంపీ సురవరం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గౌడ్)భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల నల్గొండ శాసన సభ్యులు రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రియాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారని అన్నారు. నిబద్ధతగల నాయకునిగా దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్ రెడ్డి తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు, వారినీ కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు మంత్రి కోమటిరెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.,,

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.నల్గొండ పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.నిబద్ధత గల నాయకునిగా దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## సురవరం ముత్తిపట్ల సంతాపం వ్యక్తం చేసిన గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి మరణంపట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్ట్ భావాలను పునికిపుచ్చుకొని జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత సురవరం అని వివరించారు. తెలంగాణ కు చెందిన సురవరం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేయడం మనకు గర్వకారణమన్నారు రెండు సార్లు నల్గొండ ఎంపీగా పని చేసిన సురవరం సుధాకర్ రెడ్డి ప్రజల పక్షపతిగా పేదల అభ్యున్నతి కోసం పని చేసారని , ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలియజేశారు.

## ఆర్ కృష్ణన్న సత్యాగ్రహ దీక్షపోస్టర్ ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). బీపీ మండల్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించారు . ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ 25వ తారీకు సోమవారం ఉదయం 10 గంటలకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఉద్యమ నేత ఆర్ కృష్ణన్న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు సత్యాగ్రహ దీక్షకు మద్దతుకు నల్లగొండ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలు , బిసి రాజకీయ నాయకులు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పిటిసిలు కౌన్సిలర్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ బీసీలకు స్థానిక సంస్థల్లో 42% విద్యా ఉద్యోగాల్లో ఆర్థికంగా బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అప్పుడున్న పిసిసి అధ్యక్షులు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలని పెద్ద ఎత్తున సత్యాగ్రహ దీక్ష తీసుకున్న సందర్భంలో అన్న ఆర్ కృష్ణ అన్నకు మద్దతుగా నల్లగొండ జిల్లా నుంచి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన అల్లివేణి యాదవ్ రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ అధికార ప్రతినిధి పుట్టా వెంకన్న గౌడ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షు లు మునస ప్రసన్న కుమార్ బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ పున్న రవీందర్ జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు వల్ల కీర్తి శ్రీనివాస్ వడ్డే బోయిన రామకృష్ణ %రా% తిరుపతయ్య గౌడ్ బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భరద్వాజ్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ అంబటి శివ హరిబాబు కస్తూరి రవీందర్.అరవింద్ గౌడ్ పలనాటి మోహన్ బాత్క సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్. ఓ .వాటర్ ప్లాంట్ ప్రారంభం

**భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాటును నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూఆసుపత్రి కి వచ్చిన పేషెంట్ కి నేడు త్రాగు నీరు ఏర్పాటు చేయమనడం



అభినందనియం అన్నారు . 100 పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను 98% శాతం పనులు పూర్తి కావడం జరిగింది, త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకుందాం అన్నారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య పరిష్కారం నేడు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను అన్నారు . ఆసుపత్రి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం అన్నారు. ప్రజల సమస్యలు ప్రతి ఒక్కటి పరిష్కారం చేస్తాం అన్నారు .

# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి.,,

**వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవు.**

**ప్రజలకు,వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలి.**

**సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు**

**ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి..**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు,డి.జె లకు అనుమతి లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు.గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు.మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలనీ సూచించారు.సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మండప నిర్వహకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు.

**గణేష్ మండప నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు:**

మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల స్టేజ్ మరియు షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకుని, మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం సూచనలు చేస్తారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విదిగా ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు, ఎవ్వరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.

## వ్యవసాయానికి సరిపడ యూరియా అందచేయాలి. శాలిగౌరారం మండల తహాశీల్దార్ కు (ఏ.ఐ.కే.ఎం.ఎస్) వినతి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).శాలిగౌరారం మండల పరిధిలోని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ మండల డిప్యూటీ తహసీల్దార్ కు అఖిలభారత రైతు- కూలి సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ వానకాలనికి తెలంగాణ రాష్టనికి 10 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం పడుతుందని అన్నారు. ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తే ఇప్పటివరకు 9 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందిని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల మూలంగా యూరియా కొరత తో రైతులు నరకయాతన పడుతున్నారని, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుందని, యూరియా పంపిణి కేంద్రం వద్ద రైతులు వేలాదిగా క్యూ లైన్ లో వారల తరబడి ఇబ్బంది పడుతున్నారని, ఆకలి దప్పులు మరిచి అరణ్య రోధనకు గురవుతున్నారని, వారం రోజులు లైన్ లో నిలబడిన 3 యూరియా కట్టలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని, యూరియా ఎప్పుడు ఇస్తారో తెలియక, రోజుల తరబడి లైన్ లో నిలబడి గుండెపోటు తో చనిపోతున్నారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయానికి సరిపడ యూరియా అందించాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాల్సింది పోయి, కేవలం కేంద్ర ప్రభుత్వం కి లేఖలు రాసి చేతులు దులుపుకుందని, ఓట్లు సీట్లు తప్ప రైతాంగ సమస్య పై స్పందించడం లేదని, 4 నెలల నుండి రైతులు ధర్నా లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా సరిగా పట్టించుకోవడం లేదని, యూరియా స్థానంలో నానో యూరియా ని వాడమనిరైతుల పై ఒత్తిడి చేస్తున్నారని, నానో యూరియా పట్ల రైతులకు ఎలాంటి అవగాహనా కల్పించకుండా ఇలాగ వ్యవహరించడం సరికాదని, ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారస్థులు బ్లాక్ మార్కెట్ లో ఒక్క యూరియా కట్ట ని 600 రూపాయల కి అమ్ముకుంటున్నారని, వెంటనే యూరియా కొరతని నివారించి, సరిపడా యూరియా ని అందించాలని అన్నారు. మండలంలోని మందుల షాపు దుకాణాల యజమాన్యాలు యూరియా నిల్వ ఉన్నప్పటికీ వేరే వస్తువు కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామని రైతులను ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే వాటిని గుర్తించి మందుల షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు జానయ్య, జిల్లా నాయకులు గజ్జి రవి, కుంభం వెంకటేశ్వర్లు, వేముల శంకర్, పవన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకి అప్పగించాలి. కళాశాలకు రోడ్డును నిర్మించాలి- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో శ్రీపురం రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలకు నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి డిగ్రీ కళాశాలకు రావడం జరిగింది అది తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకు అప్పగించాలని అలాగే కళాశాలకు సీసీ రహదారిని 30 మీటర్ల రోడ్డు నిర్మించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బంగారు బాబు మాట్లాడుతూ.... ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడం జరిగింది. కళాశాలకు మైదానం లేక విద్యార్థులు క్రీడలు ఆడటానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. అక్రమానికి గురైన మైదాన స్థలాన్ని వెనక్కి తీసుకురావాలని కోరుతూ. అలాగే కళాశాలకు వెళ్లే దారి మట్టి దారి కావడంతో వర్షం పడి గుంతల మయంగా దారుణంగా మారడం జరిగింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ యొక్క సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుంది. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లాకేలో భారత్ కన్వీనర్ రమేష్ , నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, కళాశాల ప్రెసిడెంట్ శివ, భరత్, నిశాంత్, మున్న, ప్రసాద్, బాలకృష్ణ, రాము, విద్యార్థులు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ, రైతులు మోతాదులోనే ఎరువులు వాడాలి,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :యూరియా స్టాక్ పరిశీలన, రిజిస్టర్ల తనిఖీ,యూరియా పంపిణీలో ఎటువంటి లోపాలు సహించబోమని కలెక్టర్ హెచ్చరిక,రైతులు రసాయన ఎరువులు అధికంగా వాడితే అనర్థమేనని, వ్యవసాయ శాఖాధికారుల సూచనలను పరిగణంలోకి తీసుకొని తమ పంట పొలాల్లో ఎరువులను మోతాదులోనే వాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ రైతులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలను రైతులకు అవసరమైన మేరకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని చూశారు . ఎన్ని ఎకరాలు ఉన్న రైతు.. ఎన్ని బస్తాల యూరియా తీసుకున్నారు, వారి వివరాలను నమోదు చేసారా లేదా అని రిజిస్టర్ లను చెక్ చేసారు.అలాగే గోదాం లో ఉన్న స్టాక్ ని కూడా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని, నేల దెబ్బతింటుందని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుని, భూమి స్వభావం, పంట అవసరాలకు తగ్గట్టుగానే ఎరువులను మోతాదులో వాడాలి అని రైతులకు సూచించారు. సరిపడా యూరియా ఉన్నప్పటికీ... కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేపించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నారురైతులకు అవసరమైన మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ పంట పొలాలకు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో గద్వాల ఎమ్మెల్యేకు స్పీకర్ నోటీసులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో ఐదుగురు ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తా నని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని, కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నాన ని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లో చేరిన పది మంది ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం జూలై 31న తుది తీర్పును వెలువరించింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత తేల్చాలని అసెంబ్లీ స్పీకర్ కు ఆదేశాలు జారీ చేసింది. 3 నెలలలోగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణకు ఆటంకాలు కలిగించోద్దని కోర్టు కామెంట్ చేసింది. సాకులు చెప్పి విచారణను ఇంకా వాయిదా వేస్తామంటే ఎట్టి పరిస్థితులలో కుదరదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఒకవేళ అలా చేస్తే అది భారత రాజ్యాంగాన్ని అవుతుందని ఉల్లంఘించినట్లే అభిప్రాయపడింది. ఏదో ఒకరోజు ఎమ్మెల్యేలంతా అనర్హత విచారణ ఎదుర్కోవల్సిందేనని కోర్టు వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అనర్హతపై సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ ను కొట్టివేసింది. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డైడ్ అనే సూత్రం వర్తించకూడదని ఫన్నీ కామెంట్ చేసింది. ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కూడా డిస్మిస్ చేసింది. పార్టీలు మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంట్ ఓ చట్టాన్ని తీసుకురావాలని సూచించింది

## 12 ఏళ్ల సహస్ర హత్య కేసును ఛేదించిన పోలీసులు

-పదవ తరగతి విద్యార్థే హంతకుడు



కూకట్‌పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి లో 12 ఏళ్ల సహస్ర హత్య కేసును పోలీసులు చేదించడం తోపాటు..కీలక ఆధారాలను వెలికి తీశారు. పదో తరగతి విద్యార్థి బాలికను హత్య చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఆగస్టు18న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో చోరీ కోసం వెళ్లి బాలిక ఉండడం తో హత్య చేసినట్లు గుర్తించారు. చోరీ ఎలా చేయాలో ముందే పేపర్ పై రాసుకున్నాడు నిందితుడు, బాలుడు రాసుకున్న పేపర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సహస్ర ఇంట్లోకి ప్రవేశించడం, దొంగతనం చేయడం, ఆపై తప్పించుకోవడం వరకు అన్నీ చీటీలో రాసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వచ్చిన ఇంగ్లీషులో రాసిన ఆ లేఖలో, సహస్ర ఇంట్లో ఉన్న ఎంఆర్ఎఫ్ బ్యాట్ కోసం వెళ్ళానని పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశాడని అధికారులు వెల్లడించారు. హత్య జరిగిన రోజు కూడా బాలుడు పోలీసుల ముందుకు వచ్చి కథలు చెప్పాడు. సహస్ర ఇంట్లోంచి నాన్నా నాన్నా అని అరుపులు వినిపించాయి అని చెప్పిన బాలుడు, మరొకరు హత్య చేసినట్లుగా అనుమానాలు కలిగించాడు. దీని ఆధారంగా మొదట విచారణను ఇతర కోణాలలో కొనసాగించిన పోలీసులు, తరువాత మలుపు తిప్పారు. శుక్రవారం ఉదయం మరోసారి ఆధారాలు సేకరించడానికి ఎస్ఓటి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పక్క భవనం నుంచి సులభంగా సహస్ర ఇంట్లోకి దూకవచ్చని గుర్తించారు. దీంతో పక్క భవన నివాసులందరినీ ప్రశ్నించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ కీలక సాక్ష్యాలు ఇచ్చాడు. హత్య జరిగిన రోజు తన గది పక్కనే బాలుడు 15 నిమిషాలు దాక్కొని ఉన్నాడని, ముఖం గుర్తుపడుతానని చెప్పడంతో పోలీసులు అనుమానాలు బలపడ్డాయి. అనుమానాలపై స్కూల్‌కు వెళ్లిన ఎస్ఓటి పోలీసులు బాలుడిని పక్కకు పిలిచి ప్రశ్నించారు. మొదట తనకు సంబంధం లేదని, హత్య చేయలేదని తప్పుదారి పట్టించాడు. అనంతరం బాలుడు ఇంటికి తీసుకెళ్ళి తల్లి దండ్రుల సమక్షంలో ఇంట్లో తనిఖీలు జరిపారు. ఆ సమయంలో రక్తంతో తడిసిన దుస్తులు, కత్తి, అలాగే “మిషన్ డాన్” పేరుతో రాసుకున్న చీటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ఓటీటీ లో చూసిన సిరీస్ ప్రభావంతో హత్య, దొంగతనం, ఎస్కేప్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిసింది. హత్యకు రెండు రోజుల ముందే కాగితం మీద పూర్తి “ప్లాన్ ఆఫ్ యాక్షన్” రాసుకున్న బాలుడు, గ్యాస్ లీక్ చేసి తప్పించుకోవాలన్న ఆలోచన కూడా చేసినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు ఛేదనలో ఎస్ఓటీ కూకట్‌పల్లి పోలీసులు కలిసి 300 మందిని విచారించారు. దీంతో సహస్ర హత్యకు బాలుడే బాధ్యుడని పోలీసులు తేల్చారు. దొంగతనం కోసం ప్రణాళిక వేసి, సహస్రను అడ్డం వచ్చినందుకు హత్య చేసినట్లు నిర్ధారించారు.

## కన్యకా పరమేశ్వర ఆలయంలో చండీ హోమం




లోకల్ గైడ్, గండిపేట: శ్రీ వాసవి కన్యక పరమేశ్వర దేవాలయంలో చండీ హోమం ప్రత్యేక పూజలు జరిగాయి. శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వర దేవాలయంలో ప్రతినెల అమావాస్య నాడు చండీ హోమం చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణాచ్చే భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ చండీ హోమంలో 13 అధ్యయనాలు వేద పండితుల చేత భక్తులకు వినిపించారు. ఈ కార్యక్రమానికి అన్నప్రసాద వితరణ దాతలు రవి కంటి శ్రీనివాస్, పూర్ణ సాయి చండీ హోమంలో కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదము అందించారు. వచ్చిన భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిలోకల్ గైడ్ :విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాలు కృషి చేయాలి,ప్రభుత్వ వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,కలెక్టర్ శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఫార్మసీ కాలేజ్ అనంతరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహబూబాబాద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సందర్శించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు, జిల్లా కలెక్టర్,సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని, ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాసంస్థలలో పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని మంచి ఉద్దేశంతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు, మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు, ఈ సందర్భంగా వారు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు,మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళి

### సురవరం మృతి పార్టీకి తీరని లోటు.

### సిపిఐ నల్లగొండ జిల్లా సమితి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్ శ్రవణ్ కుమార్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేత. అని తెలిపారు. సిపిఐ పార్టీ కి మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం ఎస్ఎల్బీసీ సోరంగము పూర్తి చేసి డిండి కి లిఫ్ట్ చేసి నలగొండ జిల్లాకు సాగు తాగు నీరు అందించాలని డిండి నుంచి నల్లగొండ వరకు స్వయంగా పాదయాత్ర నిర్వహించి ప్రాజెక్టుల సాధనకు కృషి చేశారని అన్నారు. జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్యలపై ఎంపీగా పార్లమెంటులో సుదీర్ఘ ఉపన్యాసం చేసి నివారణ కోసం దేశవ్యాప్తంగా చర్చ లేవనెత్తి తన వంతు కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అగ్రబాగాన ఉండి జాతీయ పార్టీగా తెలంగాణను సమర్థించి ముందుండి నడిపారు. విద్యుత్ ఉద్యమంలో అగ్రభాగాన్ని నిలబడి పోరాడి రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచారని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించాలని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహించారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి పట్టణ కార్యదర్శి కేఎస్ రెడ్డి నాయకులు వి లెనిన్ దోటి పందరి విగ్నేశ్వర్ నారాయణ వీరయ్య అక్కలయ్య రామకోటి, సయ్యద్ మజీద్,సుజాత విజయ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 31న నల్గొండలో

## వికలాంగులు , చేయూత పెన్షన్ దారుల మహాసభ

### రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి.

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)..ఈనెల 31న నల్లగొండలో వికలాంగుల చేయూత, పెన్షన్ దారులమహాసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ వెల్లడించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవనంలో నల్గొండ నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హాజరై మాట్లాడారు.వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు , వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 31 వ తేదీన నల్గొండ పట్టణ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ 31 వ తేదీన నల్గొండ కు వస్తున్నారని అన్నారు.నల్గొండ నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో ఎం ..ఎస్. పి . జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండల్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ టౌన్ అధ్యక్షుడు మాసారం వెంకన్న మాదిగ, ఎం ఎం ఎస్ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నేత ఆదిత్య మాదిగ, ఎం ఎస్ పి కనగల్ మండల నాయకులు దుబ్బ సత్యనారాయణ మాదిగ, సందీప్ మాదిగ, వెంకట్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు

## వంగూరి వాచకం- నవరత్నాలు

లోకల్ గైడ్ :

1.ఏంచేస్తే నాకేమొస్తుందని
వెంపర్లాడితే ఎలా
ఏమొస్తుందని ఆశించి
ప్రవహిస్తుంది కాలువ .

2.నోటికొచ్చింది వాగేది
నాలిక
సమకూర్చి పేర్చి రాసేది
ప్రణాళిక

3.అంతరిక్షంలో
విహరిస్తున్నానని మురవకు
అవని జనితాన్నే
ఆరగిస్తున్నానని మరువకు.



4.ఆహ్లాద హరితం
ప్రకృతి శోభితం
ప్రఫుల్ల ప్రేరితం
నేత్రానంద భరితం.

5.అన్నదాతకే
సున్నం పెడితే ఎలా?
వెన్నెముకకేజి
కన్నం పడదా.

6.ప్రతికూల పరిస్థితి
ఆనవాలుతో ఆగుము
మతిలేని గమనరీతిలో
అయ్యేవు ఆగము.

7.వాళ్లు చెప్పేవేళ
ఎవరేం చెప్పినా వినేది
మనం చేసే వేళ
మనసు చెప్పిందే చేసేది.

8.గమ్యం చేరని జీవితం
గాలిలో దీపం
గతుకుల రహదారులలో
రక్తసిక్త భరితం "

9.సొగసు పంచేది
కలువ
విలువ పెంచేది
వలువ

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## తన ఆస్తులను ప్రజలకు ధారాధత్వం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేత మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).తొలి నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఇక లేరా అని నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురైనారు. తన ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఆశా జ్యోతిగా సురవరం చరిత్రలో నిలిచి పోయారని అన్నారు . సిపిఐ పార్టీ కి 3సార్లు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చాన కమ్యూనిస్టు యోధుడని గుర్తు చేసుకున్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజల విశ్వాసం పెంచాలి,

### ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి,

### ఆరోగ్య కేంద్రంలో బీపీని చెక్ చేయించుకున్న,

### నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా, వైద్యులు స్థానికంగానే ఉంటూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధ నిల్వలు, వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్యులు సమయపాలనతో మెరుగైన వైద్య సేవలు అందించాలి అని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వైద్యులు స్థానికంగానే ఉండి రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ సైతం తన బీపీని ఆరోగ్య కేంద్రంలోనే చెక్ చేయించుకున్నారు. అనంతరం కలెక్టర్ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ఓపి, ప్రసవాల వివరాలు, సాధారణ ప్రసవాల వివరాలతో పాటు భవిష్యత్తులో అంటువ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన మందులు సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సమస్యలు ఉంటే వైద్య అధికారులను సంప్రదించాలని, వారు పరిష్కారం చూపుతారని భరోసా ఇచ్చారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో

## ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూత నంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు ప్రారంభించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం రామన్నపేట మండలానికి సంబంధి, ంచిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి చేసినారు.




## సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్, సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి (83) శుక్రవారం రాత్రి గచ్చిబౌలిలోని స్కేర్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అస్వస్థతతో చికిత్స పొందుతున్న ఆయనకు హృదయ స్పందన ఆగిపోవడంతో మృతి సంభవించింది. ఆయనకు భార్య డాక్టర్ బివి విజయలక్ష్మి (ఎఐటియుసి నాయకురాలు), ఇద్దరు కుమారులు నిఖిల్, కపిల్ ఉన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే ఆయన మృతి వార్త తెలిసి కమ్యూనిస్టు శ్రేణులలో విషాదం నెలకొంది. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, పలు నాయకులు ఆసుపత్రికి చేరుకుని నివాళులర్పించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. అంతిమ యాత్ర ఆదివారం సుధాకర్ రెడ్డి పెద్ద కుమారుడు అమెరికా నుంచి రానుండటంతో అంతిమ యాత్రను ఆదివారం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం మగ్దూం భవన్‌కు తరలిస్తారు. మధ్యాహ్నం అంతిమ యాత్ర అనంతరం గాంధీ బోధనాసుపత్రికి ఆయన దేహాన్ని వైద్య పరిశోధన నిమిత్తం అప్పగించనున్నారు.విస్తారమైన రాజకీయ ప్రస్థానం, 1942 మార్చి 25న మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుత గద్వాల) కొండ్రావ్‌పల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలోనే ఎఐఎస్ఎఫ్ ద్వారా రాజకీయాలలోకి ప్రవేశించారు. విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.1998, 2004లో నల్లగొండ నుండి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. యుపిఎ ప్రభుత్వ కాలంలో పార్లమెంట రీ స్థాయి కార్మిక సంఘం చైర్మన్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ చట్టానికి ప్రాధాన్యం కల్పించారు. 2008లో సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, 2012లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. పాట్నా, పుదుచ్చేరి, కొల్లం మహాసభలలో తిరిగి ఎన్నికయ్యారు. 2019లో ఆరోగ్య కారణాల వల్ల పదవి నుంచి తప్పుకున్నారు.విద్యార్థి దశ నుండి చివరి వరకు ఉద్యమశీలిగా, చక్కని వాగ్ధాటి గల వక్తగా, పార్టీ నిర్మాణానికి అంకితభావంతో పనిచేసిన సురవరం సుధాకర్ రెడ్డి మృతి కమ్యూనిస్టు వర్గాలలో భర్తీ కాని లోటుగా మిగిలింది.

## నేర ప్రవృత్తిని మార్చిన ఉన్నతి జైలు సంస్కరణలపై

### -గీతం ఆతిథ్య ఉపన్యాసంలో

### ప్రఖ్యాత మనస్తత్వవేత్త ప్రొఫెసర్ బీనా చింతలపురి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఖైదీలను సంస్కరించి రుజువర్తనలోకి మార్చే ఉన్నతి కార్యక్రమం ద్వారా వారిలో సామాజిక అనుకూల విలువలు, జీవిత నైపుణ్యాలు, నేరం చేయని ప్రవర్తనను పెంపొందించినట్టు ఎమెరిటస్ ప్రొఫెసర్, తీహార్ జైళ్లలో ఉన్నతి కార్యక్రమ డైరెక్టర్, ఉస్మానియా వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీనా చింతలపురి చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ఎత్తైన గోడలు, తాళాలు వేసిన ద్వారాల లోపల జీవిత లక్ష్యాలను సున్నితంగా మార్చడం' అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.తెలంగాణ, ఢిల్లీలో జైలు సంస్కరణ, ఖైదీల పునరావాస కార్యక్రమాలలో మార్గదర్శకురాలైన ప్రొఫెసర్ బీనా, తెలంగాణ జైళ్ల డైరెక్టర్ జనరల్ వీ.కే.సింగ్ నాయకత్వంలో చర్లపల్లి జైలులో ఉన్నతి సంస్కరణల కార్యక్రమాన్ని ప్రారంభించి నట్టు చెప్పారు. ఆంట్రిక్స్- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహకారంతో 2015 నుంచి 2023 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, ఆ తరువాత రాష్ట్రంలోని అన్ని కేంద్ర కారాగాలకు విస్తరించా మన్నారు. ఆ తరువాత ప్రేమ్ రావత్ ఫౌండేషన్ (టీపీఆర్ఎఫ్), తెలంగాణ జైలు సేవల మద్దతుతో, ఉస్మానియా విశ్వవిద్యాల యంతో అవగాహన ఒప్పందం ద్వారా బ్యూరో ఆఫ్ పోలీసు పరిశోధనా, అభివృద్ధి (బీపీఆర్ అండ్ డీ) ఢిల్లీలోని తీహార్ జైలుకు విస్తరించడా నికి దోహదపడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక ఉన్న తత్వాన్ని ప్రొఫెసర్ బీనా వివరిస్తూ, ఏ తప్పు కూడా ప్రతికూలం కాదని, తప్పు అనేది ఒకరి జీవితాన్ని నిర్వచించాల్సిన అవసరం లేదని, ఎందుకంటే దానిని సరిదిద్దవచ్చున్నారు. కార్యశాలలు, శిక్షణా మాడ్యూళ్లు, మానసిక అంచనాలు, కౌన్సెలింగ్ సెషన్ల ద్వారా ఈ కార్యక్రమం జైలులో అభిజ్ఞా ప్రవర్తన మార్పు పద్ధతులను ఎలా తీసుకొచ్చిందో ఆమె వివరించారు. మొత్తంగా ఈ చొరవ ఖైదీలలో మార్పుకు బాటలు వేసి తిరిగి తప్పు చేయకుండా నివారించగలిగి నట్టు 2019 నుంచి 21 వరకు గణాంకాలతో సహా ఆమె పేర్కొన్నారు. ఉన్నతి యొక్క వినూత్న 5ఆర్ విధానాన్ని ప్రొఫెసర్ బీనా విశ్లేషిస్తూ, కారణం, లక్ష్యాలను తిరిగి మార్చడం, సంస్కరణ, బాధ్యతాయుతంగా ఉండటం, తిరిగి రావడం (జైలుకు కాదు) వంటి వాటి ద్వారా సాధించిన విజయాన్ని విశదీకరించారు. కేస్ స్టడీలు, సైద్ధాంతిక చట్రాలు, మానసిక సాధనాలు, వీడియో ప్రెజెంటేషన్లతో పాటు విద్యార్థులను ఆకర్షించేలా పలు చిత్రాను ఆమె చూపడంతో పాటు పలు కార్యకలాపాలను (యాక్టివిటీస్) చేయించారు.తొలుత, అప్లైడ్ సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందిని అతిథిని పరిచయం చేసి, కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు

## మందకృష్ణ మాదిగ పోరాటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### -రాజకీయ జెఏసీ శేరిలింగంపల్లి నాయకుల మద్దతు








శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): పెరేడ్ గ్రౌండ్ లో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల ఫించన్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 9న హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మహాగర్జన సభను విజయవంతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పిలుపుకు విస్తృత మద్దతు లభిస్తోంది. శేరిలింగంపల్లి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయ జేఏసీ అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ గళం వెనుక ఉన్నది బలహీన వర్గాల ఆత్మగౌరవం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజకీయ జెఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం అన్నారు.అదే విధంగా రాజకీయ జెఏసీ నాయకులు కూడా ఈ పోరాటాన్ని బలపరుస్తూ, సెప్టెంబర్ 9 మహాగర్జన విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పొందుతున్నా, పొందక పోయినా అందరూ




ఒకటిగా మహాగర్జన సభలో పాల్గొని తమ హక్కు కోసం గళం వినిపించాలి అని పిలుపునిచ్చారు. మొత్తం మీద, మందకృష్ణ మాదిగ చేపట్టిన ఈ పోరాటానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజకీయ జెఏసీ, శేరిలింగంపల్లి నాయకుల బలమైన మద్దతు లభించడం విశేషం అని ఏంఆర్ పిఎస్ శేరిలింగంపల్లి ఇంచార్జి శామ్లెట్ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నర్సింగ్, లలిత రాణి, విజయ లక్ష్మీ, సంగమ్మ, వాసుకి, బాచుపల్లి బాలరాజు, రాయదుర్గం గణేష్ మాదిగ, హైదర్ నగర్ భూపతి మాదిగ, బిసి జేఏసీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :ప్రతి చిన్నారి కి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సంపూర్ణ టీకా కరణ చేయాలనే లక్ష్యంతో సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. తేశనివారం అయన ఆకస్మికంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సిన్ నిలువలను, శీతలీకరణ స్థితిని, క్షేత్రస్థాయి సిబ్బంది ఏ సమయంలో వ్యాక్సిన్ తీసుకుపోయారు, మరియు టీకా కరణ ప్రగతి నివేదికలను తనిఖీ చేశారు. బిజినపల్లి మరియు మంగనూర్ ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి టీకా కరణ ప్రక్రియను పరిశీలించారు. వ్యాక్సిన్ల శీతలీకరణ స్థితిని, ఓపెన్ వయల్ పాలసీ పాటిస్తున్నారా లేదా , వ్యాక్సిన్ డ్యూ లిస్టును తనిఖీ చేశారు. టీకాలను తీసుకోవడానికి వచ్చిన చిన్నారుల తల్లులతో, గర్భవతులతో మాట్లాడి, వారు షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లను తీసుకున్నారా లేదా తనిఖీ చేశారు. తర్వాత గర్భవతులకు రక్తహీనత నివారణ కొరకే తీసుకోవాల్సిన పౌష్టికాహారం, సాధారణ ప్రసవం వలన కలిగే లాభాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది

### నార్కట్పల్లి నుండి మాండ్రా వరకు

## 14 కోట్లు వ్యయం తో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన అర్.ఓ.వాటర్ ప్లాట్ ప్రారంభం.

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్పల్లి ఆగస్టు 23.( లోకల్ గైడ్ తెలంగాణ) నార్కెట్పల్లి నుండి మాండ్ర వరకు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి., ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూనార్కెట్పల్లి నుండి మాండ్ర రోడ్డు నిర్మాణ పనులకు 14 కోట్లతో శంకుస్థాపన చేశాం అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నేడు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాం అన్నారు.చెర్వుగట్టు ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ ను ఎర్పాట్లు చేశాం అన్నారు.రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తాం అన్నారు.నార్కెట్పల్లి చెరువు 80% నింపాడం జరిగింది., త్వరలో చెరువును ఆహ్లాదకరమైన వాతావరణం రూపొందించడం జరిగింది అన్నారు.ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే మేము ముందుకు పోతున్నాం అన్నారు.నేడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నాం అన్నారు . త్వరలో అంబులెన్స్ కూడా అందిస్తాం అన్నారు.ఇంట్రిగెటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపడుతాం అన్నారు .బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కమీషన్ల కోసమే కాల్లేశ్వరం నిర్మాణం చేపట్టారు అన్నారు .నేడు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు .నార్కట్పల్లి నుండి మాండ్రా వరకు 14 కోట్లు వ్యయం తో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన అర్.ఓ.వాటర్ ప్లాట్ ప్రారంభం

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్పల్లి ఆగస్టు 23.( లోకల్ గైడ్ తెలంగాణ) నార్కెట్పల్లి నుండి మాండ్ర వరకు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి., ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూనార్కెట్పల్లి నుండి మాండ్ర రోడ్డు నిర్మాణ పనులకు 14 కోట్లతో శంకుస్థాపన చేశాం అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నేడు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాం అన్నారు.చెర్వుగట్టు ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ ను ఎర్పాట్లు చేశాం అన్నారు.రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తాం అన్నారు.నార్కెట్పల్లి చెరువు 80% నింపాడం జరిగింది., త్వరలో చెరువును ఆహ్లాదకరమైన వాతావరణం రూపొందించడం జరిగింది అన్నారు.ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే మేము ముందుకు పోతున్నాం అన్నారు.నేడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నాం అన్నారు . త్వరలో అంబులెన్స్ కూడా అందిస్తాం అన్నారు.ఇంట్రిగెటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపడుతాం అన్నారు .బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కమీషన్ల కోసమే కాల్లేశ్వరం నిర్మాణం చేపట్టారు అన్నారు .నేడు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు .నార్కట్పల్లి నుండి మాండ్రా వరకు 14 కోట్లు వ్యయం తో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన అర్.ఓ.వాటర్ ప్లాట్ ప్రారంభం.

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్పల్లి ఆగస్టు 23.( లోకల్ గైడ్ తెలంగాణ) నార్కెట్పల్లి నుండి మాండ్ర వరకు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి., ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూనార్కెట్పల్లి నుండి మాండ్ర రోడ్డు నిర్మాణ పనులకు 14 కోట్లతో శంకుస్థాపన చేశాం అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నేడు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాం అన్నారు.చెర్వుగట్టు ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ ను ఎర్పాట్లు చేశాం అన్నారు.రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తాం అన్నారు.నార్కెట్పల్లి చెరువు 80% నింపాడం జరిగింది., త్వరలో చెరువును ఆహ్లాదకరమైన వాతావరణం రూపొందించడం జరిగింది అన్నారు.ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే మేము ముందుకు పోతున్నాం అన్నారు.నేడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నాం అన్నారు .త్వరలో అంబులెన్స్ కూడా అందిస్తాం అన్నారు.ఇంట్రిగెటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపడుతాం అన్నారు .బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కమీషన్ల కోసమే కాల్లేశ్వరం నిర్మాణం చేపట్టారు అన్నారు .నేడు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ సట్టు సత్తయ్య మాజీ సర్పంచ్ స్రవంతి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాల్ గౌడ్ ,బండ సాగర్ రెడ్డి మాన్రా మాజీ సర్పంచ్ దొండ రమేష్, తుమ్మలగూడెం మాజీ సర్పంచ్ రాజు యాదవ్, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, జాల సైదులు , వడ్డే భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జానపద జన జాతర




జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):-హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కోవిద సహృదయ ఫౌండేషన్ సహకారంతో కోవిద ఆర్ట్ అండ్ కల్చరల్ అకాడమీ మరియు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద జన జాతర కార్యక్రమానికి జనగామ జిల్లా ఓబుల్ కేశవాపురం గ్రామానికి చెందినటువంటి పగిడిపల్లి సుధాకర్ పంబాల కళాబృందం పాల్గొని కళా ప్రదర్శనను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాకారులు కూచన సుప్రీం జాజాల గోవర్ధన్ కందుకూరి మనోహర్ జాజాలస్వామి ఇమ్మడి రాజశేఖర్ ఇమ్మడి ఎల్లేష్ కాటం ప్రసాద్ పగిడిపల్లి నరేందర్ పాల్గొన్నారు ఈ కళాబృందాన్ని భాషా సాంస్కృతిక శాఖ వారు ఘనంగా సన్మానించడం జరిగనిది,

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులు గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు .కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు.ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం ,వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు,వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం ,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు కృషి చేయాలని ,ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు .ఆర్ డి ఓ సబ్ కలెక్టర్ లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు ,తహసిల్దారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నింటిని తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకు సమర్పించాలని ,ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ చేశారు. ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులు మాట్లాడారు .

## బన్నపేటలో లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):- శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నె ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల బచ్చన్నపేట మెయిన్ రోడ్, మరియు పురావిధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం "మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది.. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు.. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం.. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి - అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది..". "(జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలి)"ఈ కార్యక్రమంలో జనగామ,చేర్యాల, భువనగిరి, కమిటీల అధ్యక్షులు, సభ్యులు దేవేందర్, శ్రీనాథ్, ఉపేందర్ , లింగస్వామి, యాదగిరి,శంకర్, ఎదునూరి రాజు,పాండు, లావణ్య,కవిత,నాగ లక్ష్మి, లత, సావిత్రి, రామ, శ్రీవాత్సవ్, శ్రీవిద్య, పాండు, బచ్చన్నపేట గ్రామ ప్రజలు, వాణి స్కల్, రామకృష్ణ స్కల్, తుమ్మబలా స్కూల్, పిల్లలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సీ గురుకులాల్లో త్రాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి...?

### అపరిశుభ్రత నీరుతోనే అనేక రోగాలు..!

### తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



కరీంనగర్: లోకల్ గైడ్:తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ గురుకులల్లో విద్యార్థులకు శుభ్రత లేని తాగునీరును అందించడంలో చాలా చోట్ల గురుకులాల అధికారులు , ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందుతుంది అనడంలో ఏలాంటి సందేహం లేదని తెలంగాణ గురుకుల లా విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, డెమోక్రటిక్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ఎందుకంటే కొన్నిచోట్ల విద్యార్థులకు మిషన్ భగీరథ వాటర్ వస్తున్నప్పటికీ వాటిని శుభ్రపరచడం, ఫిల్టర్ బెడ్లు సరిగా లేక విద్యార్థులకు సరైన పరిశుభ్రమైన నీరు అందడం లేదన్నారు. మరికొన్ని చోట్ల గురుకులల్లో బోరు బావులు ఉన్నప్పటికీ వాడికి అనుసంధానంగా ఉన్న, వాటర్ ప్లాంట్ లు ఫిల్టర్ బెడ్లు సైతం సరిగా పని చేయకపోవడంతో విద్యార్థులకు సరైన నీరు అందడం లేదన్నారు. దీంతో రాష్ట్రంలోని చాలా గురుకులాల్లోని విద్యార్థులకు విష జ్వరాలు, ఇమ్యూనిటీ పవర్ తగ్గడం, ఇలా అనేక ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఎందుకంటే అపరిశుభ్రమైన వాటర్ ద్వారానే 90% రోగాలు వస్తాయని వైద్యులు,మేధావులు చెప్తున్న మాట అందరికీ తెలిసిందే... మరి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రులు ఎన్ని ఆదేశాలు ఇచ్చిన అవి కేవలం పత్రిక ప్రకటనకే పరిమితం అవుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, గురుకులాల అధికారులు, జిల్లా కలెక్టర్లు, జోనల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు స్పందించి గురుకుల విద్యార్థులకు ఉన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, డెమోక్రటిక్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుమొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు

## పోతుకూచికి "సన్త్ ఈశ్వర్ సమ్మాన్" జాతీయ అవార్డు

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): న్యూ ఢిల్లీ, 2025 ఆగస్టు 23 పోతుకూచి సోమసుందర సమాజిక సేవ, దాతృత్వ సంస్థకు 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక "సన్త్ ఈశ్వర్ సమ్మాన్" జాతీయ అవార్డు ప్రకటించారు. ఈ అవార్డును గత రెండు దశాబ్దాలుగా పోతుకూచి ట్రస్టు చేస్తున్న విశిష్ట సేవల గుర్తింపుగా ప్రదానం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆడ పిల్లలను విశ్వవిద్యాలయ స్థాయి వరకు తీసుకువెళ్ళి, ఉద్యోగ ఉపాధి వచ్చే వరకు తోడ్పడిన ప్రత్యేక సేవలను పరిగణలోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ట్రస్టు ఆధ్వర్యంలో 200 మందికి పైగా ఇంజనీరింగ్ చదివి ఉద్యోగాలు పొందారు,1150 మందికి పైగా పాలిటెక్నిక్ విద్య పూర్తిచేసి ఉపాధి పొందారు, అలాగే 200 మందికి పైగా పారా మెడికల్ విభాగంలో చదివి దేశసేవలో చేరారు. దేశ వ్యాప్తంగా కేవలం 16 సంస్థలకు మాత్రమే ఈ గౌరవం లభించగా, అందులో పోతుకూచి శ్రీనివాసు నిర్వహిస్తున్న పోతుకూచి సోమసుందర సమాజిక సేవ, దాతృత్వ సంస్థ ఒకటిగా నిలవడం విశేషం. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం 2025 అక్టోబర్ 4, 5 తేదీలలో న్యూ ఢిల్లీలో జరుగుతుంది. ఇందులో ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే, సహా అనేక జాతీయ ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ అవార్డు లో భాగంగా లక్ష నగదు పురస్కారంతో పాటు రవాణా ఖర్చులను కూడా సన్త్ ఈశ్వర్ సమ్మాన్ న్యూ ఢిల్లీ వారు భరించనున్నారు.

## జనగామ (చౌడారం)లో పోక్సో చట్టం గురించి అవగాహన






జనగామ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి):-కేజీబీవీ జనగామ (చౌడారం)లో విద్యార్థినులకుజిల్లా న్యాయసేవా అధికార సంస్థ పోక్సో చట్టం,బాల్య వివాహాలై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ మాట్లాడుతూ లైంగిక దాడి, అసభ్య పదజాలం వాడటం, అనుసరించటం లాంటివి జరిగినప్పుడు పోక్సో చట్టం ద్వారా ఎదుర్కోవాలని వివరించారు. అలాగే బాల్యవివాహ నివారణ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలెంటీర్స్ శేఖర్, జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దూపం రాణిఉపాధ్యాయినులు కొట్టె శ్రీలత, జి.స్వప్న, జి.సుచిత, కె. భాగ్యలక్ష్మి, యస్. భాగ్యలక్ష్మి, రజిని, ఎం.శ్రీలత మిగతా ఉపాధ్యాయినుల బృందం 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంరక్షణ చట్టాల గురించి వివరించిన న్యాయమూర్తి





ఖమ్మం జిల్లా : మధిర : లోకల్ గైడ్ :మధిర మండల న్యాయ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మధిర సీనియర్ సివిల్ జడ్జ్ ప్రశాంతి మేడం, ముఖ్య వక్తగా, వయోవృద్ధుల సంరక్షణ చట్టం గురించిన అవగాహన సదస్సు మధిర మండల విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. జడ్జ్, వయోవృద్ధుల, తల్లి తండ్రుల సంరక్షణార్ధం అమల్లో ఉన్న చట్టాలు, సమస్యల పరిష్కారానికి అవలంబించవల్సిన చట్ట బద్ధమైన మార్గాలు తెలిపి అనుమానాలు నివృత్తి చేశారు. అవసరమైనప్పుడు కోర్ట్ ఆవరణలోగల న్యాయ సేవా సంస్థ వారి సహకారం ఉచితంగా పొందవచ్చునన్నారు. గౌరవ న్యాయమూర్తిని, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ బాధ్యులు శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ మండల అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణ వయో వృద్ధుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ సేవా సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేయని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వికారాబాద్ మండల్ పడిగళ్ళ అశోక్



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్:మార్పు అనే నినాదంతో 6 గ్యారంటీలు పేరుతో దొంగ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో సరిపడా యూరియా ఎరువులు దొరకక రైతుల పాలిట శాపంగా మారింది. గత కెసిఆర్ పాలనలో రైతు రాజు పేరుగాంచిన తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చి చెప్పులు లైన్ లో పెట్టి అవస్థలు పడుతున్నారుకేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇద్దరు కలిసి తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్నారు రాష్ట్రంలో ఒకపక్క యూరియా కోసం రైతులు మరోపక్క ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ కోసం విద్యార్థులు వేతనాల కోసం ఔట్సోర్సింగ్ కార్మికులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం బీహార్ ఎన్నికలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని డ్రామాలు ఆడుతున్నారు అని అన్నారు

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ

### -పాల్గొన్న..పిఎసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయకచవితి పర్వదినం సందర్భంగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 వేల మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్లు నార్ని శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వివేకానంద నగర్లోని తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరం.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది.అందుకే మట్టి వినాయకులను పూజించి, చెరువులు కలుషితం కాకుండా వీలైనంతవరకు ఇంటి ఆవరణలోనే నిమజ్జనం చేయాలి. వినాయకుడు ప్రకృతిని ప్రతిబింబిస్తాడు, మట్టితో విగ్రహం, ఆకులతో అలంకరణ, పూలతో పూజ, నీటిలో నిమజ్జనం, ఇది మన సనాతన సంస్కృతి. అదేవిధంగా ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని గాంధీ పిలుపునిచ్చారు. మొక్కే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా నిరంతరం మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా 6 వేల మట్టి వినాయకులను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్తో పాటు నాయకులు సంజీవ రెడ్డి, ప్రగడ సత్యనారాయణ, ఎండి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, అష్రాఫ్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్ట్ 23 (కల్వకుర్తి) మండలం జిల్లెల్ల గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో నాప రాములమ్మ మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు . ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి , మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లెల్ల ఎస్సీ సెల్ మహేందర్, మాజీ వార్డ్ నెంబర్ పాండురంగారెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నాపమల్లయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఆంజనేయులు, శ్రీశైలం, శ్రీహరి, రమేష్, జంగయ్య, తోటపల్లి నరసింహ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## దళితుడు కులాంతర వివాహం చేసుకున్నాడని సామూహికంగా బహిష్కరించడం అత్యంత అన్యాయం.

### బహిష్కరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి .

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గారి నరసింహా



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).దళితుడు కులాంతర వివాహం చేసుకున్నాడని కారణంగా సామూహికంగా బహిష్కరించడం అత్యంత అన్యాయం అని, బహిష్కరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి గాదె నరసింహా డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చిట్యాల మండల కేంద్రంలో ఒక దళిత యువకుడు బీసీ యాదవ కులానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నారనే కారణంతో, యాదవులంతా కలిసి గ్రామ సభ పెట్టి దళితులను డప్పు కొట్టడానికి , కూలీకి పిలవకూడదని, డ్రైవర్లుగా తీసుకోకూడదని తీర్మానం చేసి కాగితం రాసి సంతకాలు చేయడం బహిరంగంగా బహిరంగపరచడం సామూహికంగా బహిష్కరించడం, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘోరమైన చర్య అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లకు పైగా గడిచినా కుల వివక్ష కొనసాగడం సిగ్గుచేటు అన్నారు. .గత పది రోజులుగా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు.ప్రస్తుతం చిట్యాలలో అలజడి వాతావరణం నెలకొందిబీ దళితులు ప్రాణభయంతో ఉన్నారు .దళిత యువకులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారని, తలలు పగలగొట్టారు, తీవ్రంగా దౌర్జన్యం జరిగిందని తెలిపారు.దళితులపై జరిగిన ఈ దౌర్జన్యం, అవమానం, సామూహిక బహిష్కరణపై బాధ్యులైన వారిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శ బోల్లు రవీందర్, కిరణ్ , కోట సైదులు తదితరుల పాల్గోన్నారు.



## ఆగస్టు 24న జరిగే కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశానికి అందరూ ఆహ్వానితులే

### -మాజి కార్పొరేటర్..కొమ్మిరి శెట్టి సాయిబాబు

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఆగస్టు 24న మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త తప్పక హాజరుకావాలని,శేరిలింగంపల్లి నాయకులు, కార్యకర్తలు అందరూ విచ్చేయాలని మనవి.

## పాఠశాల అభివృద్ధి కోసం కృషి.. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని



కొమ్మాయిగూడెం గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హై స్కూల్ ప్రహరి గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మండల విద్యాధికారి, మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో పది డివిజన్ లలో లైబ్రరీల అభివృద్ధి

### -చేయాలని వినతి పత్రం అందజేసిన..బేరి రామచంద్ర యాదవ్

### -ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ హామీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీని బేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ కలిసి పది డివిజన్ లలో లైబ్రరీల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణానికి సంబంధించిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువత, మహిళలు, సీనియర్ సిటిజన్లు, పెద్ద ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు లైబ్రరీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, తారానగర్ లైబ్రరీ పూర్తిగా మూసివేయబడిందని,శేరిలింగంపల్లి కార్పొరేటర్ కార్యాలయం వద్ద ఉన్న గ్రంథాలయం కేవలం దినపత్రికలకు మాత్రమే పరిమితమైందని, జిహెచ్ఎంసి వద్ద గ్రంథాలయ సెస్ రూపంలో సుమారు 35 కోట్లు నిధులు మిగిలివున్నా యని, వాటిని వినియోగించి కొత్త భవనాలు నిర్మించి పది కార్పొరేటర్ కార్యాలయాలు, ఇతర సౌకర్యవంతమైన ప్రదేశాలలో లైబ్రరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఈ వినతిపై స్పందిస్తూ..మూడు కోట్ల బడ్జెట్‌తో కొత్త భవన నిర్మాణం చేస్తానని, లైబ్రరీల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుల్మోహార్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసీం, బేరీ రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

## చదువే జ్ఞానానికి మూలం.




దేవరుప్పుల( లోకల్ గైడ్ ) దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజు విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు హెల్ప్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు మానసిక వికాసము పెంపొందించుటకు ఎన్ఎస్ఎస్



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమమును నిర్వహించారు కళాశాల పూర్వ విద్యార్థి అన్నెపు యాకయ్య ఎకనామిక్స్ లో డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించారు. సందర్భంగా యాకయ్య విద్యార్థిని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నాకు ఈరోజు డాక్టరేట్ రావడానికి కారణం అధ్యాపకులు,తల్లీ తండ్రి జన్మనిస్తే, గురువులు పునర్జన్మను ప్రసాదించారు అని అన్నారు. కార్యక్రమములోఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు తన భవిష్యత్తును అద్భుతంగా మార్చుకోవడానికి ఇంటర్మీడియట్ మొదటి మెట్టు,ఈ రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు, వారు మొబైల్స్ వాడకముతో చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని భావోద్వేగానికి గురై కన్నీటి పర్వతమయ్యారు. కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలు సలేహాభాను మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెదిలి తమ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలి కనీసం ఈ రోజు నుండైనా మీ ప్రవర్తనలో మంచి మార్పు వస్తుందని ఆశిస్తున్నాను .విద్యార్థిని విద్యార్థులందరూ సోదర భావంతో మెలగాలి మీ ఐక్యత ఇతరులకు ఆదర్శంగా ఉండాలిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అరుణాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కళాశాలకు పంపిస్తున్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాధిక, చైతన్య,అనురాధ, భవాని, సైదులు, నరేష్, శ్రీకాంత్, మహేష్, వెంకటేశ్వర్లు,రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్థిరాస్తి సంబంధిత గ్యాంగ్ నేరాలపై కఠిన చర్యలు

### -గ్యాంగులకు వార్నింగ్ కఠిన చర్యలు ఎస్పీ పరితోష్ పంకజ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లాలో స్థిరాస్తి సంబంధిత నేరాలను అరికట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులు గ్యాంగ్ కేసుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గత 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు క్రిమినల్ కేసులలో కలసి పాలు పంచుకున్నట్లయితే, వారిపై గ్యాంగ్ క్రైమ్ నిబంధనల కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ చర్యల ద్వారా సమాజంలో నేరాలకు అలవాటు పడే వ్యక్తులను తొలగించడం, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా నిరోధించడం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. కొత్త చట్టం ప్రకారం గ్యాంగ్ కేసులు బెయిల్ లేని నేరాలుగా పరిగణించ బడతాయని, దోషిగా తేలితే ఏడేళ్ల వరకు కఠిన శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని ఆయన స్పష్టం చేశారు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దిగ్భ్రాంతికరం

### ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి





(కల్వకుర్తి) **లోకల్ గైడ్** :సీపీఐ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారనీ నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దమని వెల్లడించారు. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. వారి కుటుంబానికి, మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుడిని కోరారు.

## ప్రమాద రహిత సమాజం కోసం విద్యుత్ అవగాహన సదస్సు




జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):-జనగామ నర్మెట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ శనివారం "నో బ్యాగ్ డే" సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక విద్యుత్ అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం వేణుబి అధ్యక్షత వహించారు.విద్యుత్ శాఖ తరపున టీజీఎన్పీడీసీఎల్ నర్మెట్ట శాఖ పాము సుధాకర్, అసిస్టెంట్ ఇంజనీర్, రాజు, సబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన భూక్య బాలునాయక్, లైన్ ఇన్స్పెక్టర్ , విద్యార్థులను స్థానిక విద్యుత్ ఉపకేంద్రం సందర్శన చేయించి, విద్యుత్ తయారీ నుండి వినియోగం వరకు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, ముఖ్యంగా పండుగ సీజన్‌లో వినాయక మండపాలు, నవరాత్రి ఉత్సవాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలను సరళంగా, ఆసక్తికరంగా వివరించారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరైన ఉదాహరణలతో సమాధానాలు ఇస్తూ, వారిలో సురక్షిత విద్యుత్ వాడకం పై చైతన్యం పెంచారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ తరుపున జన్ను. స్వామి లైన్ ఇన్స్పెక్టర్. కిష్టయ్య (లైన్ మెన్), డి. సురేష్ (అసిస్టెంట్ లైన్మెన్), శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు. రాజ్య లక్ష్మి. ఆంజనేయులు, వేణుమాధవ్, శ్రీదేవి, సంధ్యా రాణి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో శ్రద్ధ, ఆసక్తి, ఉత్సాహాన్ని రేకెత్తించింది.బాలు లైన్ ఇన్స్పెక్టర్ గారుమాట్లాడుతూ, "ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో సమాజ పట్ల బాధ్యత, ప్రమాద నివారణ చైతన్యం, సురక్షిత జీవనశైలి వైపు దారి చూపుతాయి" అలాగే అత్యవసర సమయం లో 1912 టోల్ ఫ్రి నెంబర్ కోసం సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. అలాగే "వినాయక మండపాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ భద్రతా సూచనలను వివరించే అవకాశం లభించింది" అని అన్నారు.వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండే కారణంగా, భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు




తొర్రూరు(లోకల్ గైడ్)సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటుఅని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి, సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాం ప్రారంభం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



(కల్వకుర్తి)**లోకల్ గైడ్** :కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ రాజమౌని దాది ప్రకాశముని వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమని రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ డాక్టర్ శివరాం డాక్టర్ యశోద భాయ్ తదితరులు పాల్గొన్నారు

## సీపీఎస్ విధానం రద్దు చేయాలి,

### పిఆర్టియూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని నాగర్ కర్నూల్ జిల్లా పిఆర్టియూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి అన్నారు. పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేట్ అధికారి చంద్రశేఖర్ కు శనివారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు.అనంతరం సాయి రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీపీఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సీపీఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు. జీవో నెంబర్ 28 ని వెంటనే రద్దు చేయాలని నూతన రాష్ట్ర ఏర్పాటు తర్వాత మనకు ఉన్న అవకాశాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకపోవడంతో సిపిఎస్ రద్దు అవకాశాన్ని కోల్పోవడం జరిగింది కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము జీవో 28 ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓ పి ఎస్ అమలు చేయాలని నేటి శనివారం జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరము జిల్లాలోని మండల కేంద్రాలలో తహసీల్దార్లుకు అదేవిధంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ అధికారికి సిపిఎస్ రద్దు చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు మరియు జిల్లా పిఆర్టియూ తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానం

### నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్ :** శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆహ్వానం మేరకు కళాశాలను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి సందర్శించారు స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కూచుకుల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాలకు 15 గ్రీన్ బోర్డ్స్ అందజేశారు ఈ విషయమై విద్యార్థులు ఆహ్వానించగా వారి కోరిక మేరకు ఆయన కళాశాల సందర్శించారు కళాశాల లో ఉన్న వసతులు కావలసిన ఏర్పాట్ల గురించి అధ్యాపక బృందంతో చర్చించారు అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలకపల్లి తిమ్మాజీపేట మరియు తాడూరు మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానమని అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చిన తను వారికి అండగా ఉంటారని అన్నారు ముఖ్యమంత్రి సహాయని ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు అనారోగ్యంతో



బాధపడుతున్న వారు మరియు వెనుకబడిన కుటుంబాలకు చెందిన ఎంతో మందికి ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ మండలాల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## షి లీడ్స్ - నల్లగొండ బిలివ్స్ లో భాగంగా మహిళా పోలీసు సిబ్బందికి ఆత్మరక్షణలో శిక్షణ..

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



లోకల్ గైడ్ :మహిళ పోలీస్ సిబ్బంది, పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి విధులు నిర్వర్తించే సమయంలో వారికి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనటకు గాను వారిలో ఆత్మ విశ్వాసం,ధైర్య కలిగించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో వారం రోజుల పాటు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా ఇవ్వడం జరిగింది.ఈ రోజు ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు హాజరై మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో నిత్యం అనేక రకాల విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్,బందోబస్తులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నేరస్థులను పట్టుబడి చేయడం లాంటి విధులు నిర్వర్తించాల్సి వస్తుంది.ఈ క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతాయని,అలాంటపుడు మహిళ సిబ్బంది ధైర్యంగా ఎదుర్కొనుటకు ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ శిక్షణ ద్వారా వారిలో ఆత్మసైర్యం కలిగి నేర నియంత్రణ,శాంతి భద్రతలు పరిరక్షణకు అన్ని రకాల విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా చేయడం జరిగిందని అన్నారు.అలాగే ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎల్లప్పుడు సాధన చేయాలని మహిళ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, ఎస్.బి సిఐ రాము, మహిళా పోలీసు స్టేషన్ సీఐ కరుణాకర్,ఆర్.ఐ సంతోష్,మహిళా ఎస్.ఐలు మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## తొర్రూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

### మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



తొర్రూర్ (లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మెప్మా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మొత్తం పది స్టాల్స్ లో పది రకాల ఫుడ్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు. ఈ యొక్క స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజలతోపాటు, చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు.ఈ సందర్భంగా సుమారు 7500 రూపాయలు విక్రయాలు జరిగాయని అన్నారు. సుమారు 250 మంది మహిళా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారిలో మేనేజర్ కట్టస్వామి. వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువే జ్ఞానానికి మూలం.




దేవరుప్పుల (లోకల్ గైడ్)దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజు విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు హెల్ప్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించుటకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ అన్నెపు యాకన్నకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్ లో డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాఅఅ యాకన్న విద్యార్థిని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. నాకు ఈరోజు డాక్టరేట్ రావడానికి కారణం తల్లిదండ్రులు. అధ్యాపకులు, తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు పునర్జన్మను ప్రసాదించారు, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ గారి చేతుల మీదుగా. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ములుగారం గారి ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. కార్యక్రమములో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు తన భవిష్యత్తును అద్భుతంగా మార్చుకోవడానికి ఇంటర్మీడియట్ మొదటి మెట్టు, ఈ రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు, వారు మొబైల్స్ వాడకముతో చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని భావోద్వేగానికి లోనయ్యారు, కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలు సలేహభాను మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెదిలి తమ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలి కనీసం ఈ రోజు నుండైనా మీ ప్రవర్తనలో మంచి మార్పు వస్తుందని ఆశిస్తున్నాను. విద్యార్థిని విద్యార్థులందరూ సోదర భావంతో మెలగాలి మీ ఐక్యత ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, స్టూడెంట్ కౌన్సిలర్ జి అరుణాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కళాశాలకు పంపిస్తున్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. కళాశాల అధ్యాపకులు రాధిక, చైతన్య, అనురాధ, భవాని, సైదులు, నరేష్, శ్రీకాంత్, మహేష్, వెంకటేశ్వర్లు, రాపోలు శ్రీనివాస్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నా బిఆర్ఎస్ నాయకులు.



తుర్కపల్లి, ఆగస్టు 23 (లోకల్ గైడ్)ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలపల్లి గ్రామపంచాయతీని కనీవిని ఎరగని రీతిలో అన్ని విధాలుగా బీర్ల ఐలయ్య అభివృద్ధి చేశారని, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, కీమా తండా, బొజ్జ తండాకు 12 అంగన్వాడీ సెంటర్లు, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కు ఐదు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ, కీమా తండా, బోజ్జా తండాలో నీటి ఎద్దడి నివారణకు బోరు పాయింట్ మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో బీర్ల ఐలయ్య అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ రోడ్ల మీదికి వస్తే నమ్మే ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట బిక్షపతి ,బొడ్డు బాల నరసింహ, బానోతు వీరన్న, తునికి రాజు, గుండెబోయిన రమేష్, జిట్ట రాజు, సిల్వేరు నాగరాజు, సిల్వేరు స్వామి, కసిర బోయిన మల్లేష్, గుండెబోయిన భరత్, వల్లపు వేణుగోపాల్, మల్లెబోయిన దయాకర్ బానోతు చింటూ, రాసాల జీవన్ యాదవ్ పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### డీజే కు అనుమతి లేదు, ఎవరైనా ఉపయోగిస్తే చట్ట పరమైన చర్యలకు బాధ్యులు అవుతారు.

### నల్లగొండ డి. ఎస్. పి., కే. శివరాం రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నల్లగొండ డిఎస్పీ,కే .శివరాం రెడ్డి కోరారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్లగొండ సబ్ డివిజన్ డి.ఎస్.పి , కె. శివరాం రెడ్డి నల్గొండ పట్టణంలోని శాంతి సంఘం సభ్యులతో, గణేష్ నిర్వాహకులతో పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో శాంతి సంఘ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పి, కె. శివరాం రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణ ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా గణేష్ మండప నిర్వాహకులకు ఈ క్రింది సూచనలు చేశారు. గణేష్ ఏర్పాటు వివరాలను విధిగా ఆన్లైన్ చేసుకోవాలి. గణేష్ మండపం వద్ద మైక్ సెట్ ల సౌండ్ వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. మండపాలను రోడ్డు మధ్యలో కాకుండా కాలనీలలోని ఖాళీ ప్రదేశంలో పెట్టుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది. మండపం వద్ద టపాకాయలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను ఉండనివ్వకూడదు. మండపం వద్ద జరుపు కార్యక్రమాలు రోడ్డుపై పోవు వారికి అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలి. మీ వాలెంటీర్లను జన సమూహాన్ని క్రమబద్ధీకరించునట్లు మండప నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. మండపాన్ని మూయుటకు ముందు ప్రతి రాత్రి, విగ్రహం వద్ద వెలిగించివున్న నూనె దీపాల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిచో దీపం క్రిందపడి అగ్ని ప్రమాదం జరిగే అవకాశమున్నది అని గమనించాలి.గణేష్ మండపం వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగ్ లు గాని, బ్రీఫ్ కేసులు గాని, బొమ్మలు తదితర అనుమానాస్పద వస్తువుల గురించి చూడాలి. అట్టి వస్తువుల్లో ప్రేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉంది. అందువలన మండప నిర్వాహకులు ప్రతి రోజు మండపాన్ని సోదా చేసి వాటి విషయమై పరిశీలించి, ఏదైనా అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియచేయగలరు.మండపం వద్ద ఇసుక బస్తాలను, నీటి బకెట్లను అగ్ని నిరోధకంగా ఉంచాలి.సాంస్కృతిక కార్యక్రమాలకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అనుమతి తప్పనిసరి , రాత్రి 10 గంటల లోపు ముగించాలి.రాత్రి సమయంలో గణేష్ మండపం నందు ఉత్సవ కమిటీ వారు కనీసం ఇద్దరు మండపం వద్ద ఖచ్చితంగా ఉండాలి.అనంతరం పీస్ కమిటీ సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను గణేష్ మండప నిర్వాహకులు పాటించాలని సూచించారు.నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గణేష్ నిర్వాహకులకు తగు సూచనలు ఇస్తూ, భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని డిపార్ట్మెంట్స్ తో సమన్వయము చేస్తూ, జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవరావు, నల్గొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మయ్య, నల్గొండ వన్ టౌన్ ఎస్ఐ గోపాలరావు, నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు, మున్సిపల్ కమిషనర్ , గ్రంథాలయ చైర్మన్ హాఫీజ్ ఖాన్, అబ్బగోని రమేష్, లక్ష్మయ్య, ఖలీం, హాశం , వీరెల్లి చంద్ర శేఖర్, కర్నాటి యాదగిరి, కౌన్సిలర్స్ అదేవిధంగా నల్గొండ పట్టణ పీస్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

### సీజనల్ వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేతులు మూసుకుని కూర్చుంది



నార్కట్పల్లి ఆగస్టు24.( లోకల్ గైడ్ తెలంగాణ ) నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సీజనల్ వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చుంది టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో చెత్తను తరలించే వాహనాలు, డ్రైనేజీ శుభ్రపరిచే సిబ్బంది, దోమల నివారణకు స్ప్రేలు, మందులు అందుబాటులో ఉంచేవాళ్లం.... సీజనల్ వ్యాధులు వస్తే ముందే అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, నిర్వహించే వాళ్ళం... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కేసీఆర్ గారి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చేది... కెసిఆర్ గారి ఆయంలో శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించేవారు... కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాగోగులు వదిలేసి అధికార దాహాన్ని తీర్చుకుంటుంది... చెత్తకుప్పలు తొలగించకపోవడం వలన ప్రతి వీధి దుర్వాసనతో నిండిపోయింది... డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో వర్షాలు పడగానే నీరు నిలిచి దోమల పెరుగుదలకు కారణం అవుతుంది... గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వనరులు కలుషితమవడంతో చిన్నపిల్లల నుంచి పెద్దవారికి, జ్వరం, చర్మవ్యాధులతో బాధపడుతున్నారు... ప్రాథమిక మందులు కూడా హాస్పిటల్లో అందుబాటులో లేవు... ప్రస్తుత ప్రభుత్వం తమ అధికార, పదవుల పంచాయతీలు, వర్గ పోరాటాలకే ప్రాధాన్య ఇస్తుంది... ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మాత్రం కాంగ్రెస్ నాయకులకు పట్టడం లేదు... సీజనల్ వ్యాధులు పెరుగుతున్న ఒక్క అవగాహన కార్యక్రమం కూడా.. ఇదేనా ప్రజా పాలన అంటే...? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం...? వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పేపర్లు, టీవీలలో ప్రకటనలకే ప్రాధాన్యవి ఎస్తున్నారు తప్ప ఒక్క ఆసుపత్రిని కూడా సందర్శించిన దాఖలాలు లేవు... ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాం... ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి బ్రాహ్మణ వెల్లంల మాజీ ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, నార్కట్పల్లి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు దోస పార్టీ విష్ణుమూర్తి, షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్, మాన్రా మాజీ సర్పంచ్ మల్లెబోయిన సైదులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్ బి ఆర్ ఎస్ మండల నాయకులు దుబ్బాక శ్రీధర్ , టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పుల్లెంల వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### పెండింగ్ స్కాలర్షిప్ రియంబ ర్శెంట్ తో పేద విద్యార్థుల చదువులు ఆగే ప్రమాదం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి రాజేష్







లోకల్ గైడ్ :సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజు న్యూ బస్టాండ్ వద్ద పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫీజు దీక్ష శిబిరాన్ని ప్రారంభం చేస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు మాణిక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా 8158 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నేడు ఉంది అని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి,పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకోవడం భారంగా మారింది అని వారు అన్నారు. విద్యా శాఖకు మంత్రిని నియమించడానికి ఎందుకు ప్రభుత్వానికి ధైర్యం రావడం లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,ప్రతి శాఖకు మంత్రి ఉన్నారు కానీ విద్యా శాఖకు మాత్రం ప్రత్యేక మంత్రి లేకపోవడం సిగ్గుచేటు,స్వయాన విద్యాశాఖ ముఖ్య మంత్రి వద్ద ఉంది.దానిని పర్యవేక్షించవలసిన సమయం లేకుండా విద్యారంగాన్ని గాలికి వదిలివేసిన పరిస్థితి నెలకొంది అని వారు అన్నారు.అదే విధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేశ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల్లోని చిక్కుల్లో పెట్టిన పరిస్థితి నెలకొంది అని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు శాతవాహన యూనివర్సిటీ లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులతో నడుస్తున్న కోర్సులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మరియు తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రధాన డిమాండ్ గా ఈరోజు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ వద్ద ఫీజు దీక్ష నిర్వహించడం జరుగుతుంది అన్నారు.దీక్షకు మద్దతు తెలుపుతూ సంఘీభావంగా వచ్చిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం అని తెలియచేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్,నాయకులు సందీప్ , రిషి, రాఘవేంద్ర, వరుణ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష




పెద్దపల్లి ఆగస్టు, 23. ( లోకల్ గైడ్)ఈరోజు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్కాలర్షిప్ స్పీచ్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఫీజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ హాజరై ఈ యొక్క ఫీజు దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే ఈ దీక్ష కు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి జ్యోతి,జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్,మాజీ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్ %బూ×బూ% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరాం అజాద్ ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ గారు అదే విధంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని అన్నారు.అదేవిధంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ తో సంబంధం లేకుండా విద్యార్థులకు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని మరియు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల నూతన భవనానికి నిర్మాణాన్ని వెంటనే నిర్మించాలని మరియు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల ఎస్సీ ఎస్ఎంఎస్ కాలేజ్ హాస్టల్ ను వెంటనే ఏర్పాటు ప్రారంభించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులు అంతటినీ కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యచరణను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శనగరపు రజనీకాంత్,తాళ్ల నాగరాజు ఫీజు దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్నకొండ ఆదిత్య , నాయకులు అభి రాజశేఖర్ ,ఐశ్వర్య, అక్షయ ,శిరీష అక్షిత సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఫ్రీ బస్సు ప్రయాణం మాకద్దు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట మహిళల ధర్నా



కామారెడ్డి , లోకల్ గైడ్ : కామారెడ్డి బస్టాండ్ వద్ద శనివారం మహిళలు రోడెక్కి ధర్నాకు దిగారు . ఈ ఆకస్మిక సంఘటనతో అక్కడున్న వారు అవాక్కయ్యారు . బస్టాండ్ నుండి బయటకు వెళ్లే మార్గంలో మహిళా ప్రయాణికులు ధర్నా చేయడంతో బస్సుల రాకపోకలకు కాసేపు అంతరాయం ఏర్పడింది . ఈ ఉచిత బస్సు ప్రయాణం మాకద్దు అంటూ మహిళలు నినాదాలు చేశారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిన విషయం విదితమే . గత ఏడాది కాలంగా ఈ పథకం ద్వారా ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఆర్టీసీ బస్సు ల్లో ప్రయాణిస్తున్నారు . దాంతో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగి బస్సు ల్లో కిక్కిరిసిన ప్రయాణికులతో నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి . కొన్ని సందర్భాల్లో మహిళా ప్రయాణికులు పరస్పర దూషణలతో కొట్టుకొంటున్న సంఘటనలు తరుచూ జరుగుతున్నాయి కాగా ఈ ఉచిత బస్సు పథకం మాకొద్దంటూ కొందరు రోడ్డెక్కారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ బస్సు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి బస్టాండ్ వద్ద శనివారం మహిళలు ఆందోళన నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది . మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్? చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీతో మహిళలకే ఇబ్బందికరంగా మారింది కనుక "ఈ పథకం మాకు వద్దు.. ఈ కాంగ్రెస్ పాలన వద్దని, సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. పథకం వచ్చినప్పటి నుంచి మహిళలకు బస్సుల్లో సీట్లు దొరకట్లేదని, దీంతో అవస్థల పాలవుతున్నామని వాపోయారు.ఈ ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ప్రతిరోజు మహిళలు బస్సుల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ఫ్రీ బస్సు పథకం ఎత్తివేసి ఆ డబ్బులను విద్యా , వైద్య రంగాల కోసం ఖర్చు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెప్పి రోడ్డున పడేస్తున్నారని ఆరోపించారు. పని లేకున్నా చాలా మంది మహిళలు ఇల్లు వదిలి ఏదో ఒక సాకు ఊర్ల నుండి చోటికి ప్రయాణాలు చేస్తూ కాలం గడుపుతున్నారని అక్కడున్న కొందరు మహిళలు గుసగుసలాడడం కొస మెరుపు . కాగా వెంటనే ఫ్రీబస్సు పథకాన్ని రద్దు చేయాలని ధర్నాకు దిగిన మహిళలు డిమాండ్ చేశారు. కాసేపటి తర్వాత పోలీసులు అక్కడికి చేరుకుని మహిళలను సముదాయించి అక్కడి నుంచి పంపించేశారు. మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం బదులు కనీసం ఆఫ్ (సగం ఛార్జి ) టికెట్ చార్జీ అమలు చేసిన బాగుండేదని కొందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు . రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలును పున:పరిశీలించాలని సూచిస్తున్నారు .

## ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి. సి ఐ వెంకటేశ్వర్లు



మోత్కూరు . ఆగస్టు 23. (లోకల్ గైడ్ తెలంగాణ)హిందువుల పండుగ వినాయక చవితి, ముస్లింల పండుగ మిలాద్నాబీ ఒకేసారి వస్తున్నందున హిందూ, ముస్లింలు ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకుని మతసామరస్యాన్ని కాపాడాలని మోత్కూరు పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు .శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీల ప్రతినిధులు, ముస్లింలతో అవగాహన సదస్సును నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతేడాది మండల పరిధిలో 120 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారని, ఈసారి విగ్రహాలు ఏర్పాటు చేయబోయే వారు ముందుగానే ఆన్లైన్ ద్వారా అనుమతులు పొందాలని సూచించారు. డిజె సౌండ్ ను పూర్తిగా నిషేధించారని ,ఎవరు పెట్టకూడదని, సాధారణ మైకు, విద్యుత్తు సౌకర్యం కోసం అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద రాత్రిపూట కాపలా ఏర్పాటు చేసుకోవాలని ,వీలైతే సీసీ కెమెరాలు పెట్టాలని సూచించారు. విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు తీసుకువచ్చే సమయంలో ,నిమజ్జనం సమయంలో విధిగా రోడ్డు నియమాలు పాటించాలని ,మద్యం సేవించి ఉత్సవాలలో పాల్గొనకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎస్సై కే సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీల వారు ముందుగానే తమ పేర్లను పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని, కలిమిడిగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని, ఎలాంటి గొడవలకు తావివ్వరాదని పేర్కొన్నారు .పోలీసు నియమ, నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న ,హెచ్ సి నర్సింహ, శ్రీనివాసరావు ,సిబ్బంది మండల పరిధిలోని గణేష్ ఉత్సవాల నిర్వహణ కమిటీలు ,ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి.




లోకల్ గైడ్: లక్సట్టిపేట్ ఆగష్టు23.: లక్షెట్టిపేట్ మున్సిపల్ పరిధిలోని మహాలక్ష్మి వాడ 4 వ వార్డు లో శనివారం వైద్య శిభిరం నిర్వహించారు. ఆంటీ లార్వా ఆపరేషన్, డ్రైడే పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో వైద్యసిబ్బంది విస్తృతంగా పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా వుండాలని ఇంటిపరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని వైద్యాధికారి సూచించారు. ఈ సీజన్ లో వారానికి రెండు రోజులు డ్రైడే నిర్వహించి నీటి నిల్వలను తొలగించుకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలబారిన పడకుండా వుంటామని తెలిపారు. దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. గ్రామాల్లో వైద్యశిభిరాలు నిర్వహిస్తూ డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలతో వున్న వారి ఇళ్ళలో పైరీత్రియమ్ పిచికారీ చేస్తున్నామని అలాగే డ్రైనేజీ లలో నీటి గుంటలలో దోమల లార్వాలను చంపడానికి ట్రిమిఫాస్ అనే మందును వేస్తున్నామని అన్నారు. ఈ వైద్యశిభిరాలలో ఆయా గ్రామాల ఏఎన్ఎం లతో పాటు ఎంఎల్ హెచ్ పీలు ,హెల్త్ అసిస్టెంట్లు, ఆశాకార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ శోభ , ఎంఎల్ హెచ్ పీ రజిత, ఏఎన్ఎం విజయ, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, వేణు, బ్రీడింగ్ చెకర్ బాలాజీ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల చాయ్ పే చర్చ
## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేయలి
## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండలం భారతీయ జనతా పార్టీ నాయకులతో చెయ్ పై చర్చ కార్యక్రమంలో కేశంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపీటీసీలు, జడ్పిటిసి కచ్చితంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిచే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. వారికి అండగా ఉంటానని తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో, నమ్మకం కోల్పోయి భారతీయ జనతా పార్టీ వైపు ఉన్న విషయం అర్థం చేసుకొని ప్రజలతో మమేకమై ఉంటే ఈసారి కచ్చితంగా అన్ని ఎంపిటిసి జడ్పిటిసిలు బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని మండల నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్. మండల కన్వీనర్ కంచుకోట మహేష్. మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి మండల ఉపాధ్యక్షులు చౌడం శ్రీనివాస్. యువ మోర్చా అధికార ప్రతినిధి మల్తుంకర్ శివాజీ నిర్దవెల్లి శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల గోపాల్ సీనియర్ నాయకులు దాసరి యాదయ్య నాయకులు వేణు, మహేష్, పాల్గొన్నారు

# గొర్రెలు మేకలలో పి. పి. ఆర్. వ్యాధి నిరోధక టీకాలు

జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గొర్రెలు ,మేకలలో పి పి ఆర్ వ్యాధి నిరోధక టీకాలు ఆగస్టు 26 నుండి సెప్టెంబర్ 10 వరకు అన్ని గ్రామాలలో వేయటానికి ఏర్పాట్లు చేయటం జరిగింది అని పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్ తెలిపారు.జిల్లాలోని పశు వైద్య సిబ్బంది 54 బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో టీకాలు కార్యక్రమం చేపడతారు పి పి ఆర్ వ్యాధి చాలా ప్రాణాంతకమైనది. దీనివలన గొర్రెలు, మేకల్లో మరణాలు సంభవిస్తాయి ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకున్నట్లయితే, జీవాలను వ్యాధి నుండి కాపాడవచ్చు జీవాల పెంపకం దారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం .

### వ్యాధి వ్యాప్తి చెందే విధానం.

గొర్రెలు మరియు మేకలలో మార్బిల్లి వైరస్ వలన పెస్టిడిస్ పెటైటిస్ రూమి నాంట్స్ ( పి. పి. ఆర్. ) అనే అంటు వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధి జీవాలకు సరైన గాలి వెలుతురు అందకపోవడం, కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం ద్వారా మరియు వర్షాల వల్ల వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధిగ్రస్త జీవాలను కొనుగోలు చేసి మందలో కలపడం ద్వారా ఇతర జీవాలకు ఈ వ్యాధి సోకుతుంది. వ్యాధిగ్రస్త జీవాలు విసర్జించే పేడ మరియు ఇతర స్రావాల ద్వారా ఈ వ్యాధి ఇతర జీవాలకు సోకుతుంది.

### వ్యాధి లక్షణాలు :

ఈ వ్యాధి సోకిన గొర్రెలు, మేకలలో అధిక జ్వరం రావడం, కంటి నుండి మరియు ముక్కు నుండి నీరు కారడం, నోటిలో పొక్కులు ఏర్పడటం, జిగురుతో కూడిన విరోచనాలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే దీనిని పారుడు వ్యాధి అని కూడా అంటారు. ఇంకా వ్యాధి ముదిరినప్పుడు ముక్కు నుండి చీము కారడం, నోటిలోని చిగుళ్లపై, నాలుక పై పుండ్లు (అల్సర్స్) రావడం జరుగుతుంది. వ్యాధిగ్రస్త జీవాలలో ఆకలి మందగించి పోవడం, మేత మేయక పోవడం, అధిక విరోచనాలు మరియు దగ్గుతో కూడిన బ్రాంకో నిమోనియా వంటి లక్షణాలతో 5 నుండి 10 రోజులలో మరణాలు సంభవిస్తాయి.

### వ్యాధి నిర్ధారణ :

చనిపోయిన జీవాల శవ పరీక్ష చేసినపుడు చిన్నప్రేగులు మరియు పెద్ద ప్రేగులలో రక్తపు చారలు (జీబ్రా మార్కింగ్స్ ) కనిపించుట ద్వారా మరియు పైన తెలిపిన శ్వాసకోశ, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన లక్షణాల ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చును. వ్యాధిగ్రస్త జీవాల నుండి రక్త నమూనాలను మరియు చనిపోయిన జీవాల నుండి ప్రేగు యొక్క సోషరస కణితులను, ఊపిరితిత్తులు, ప్లీహము వంటి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించి వ్యాధిని నిర్ధారించవచ్చును.

### వ్యాధి చికిత్స.

ఈ వ్యాధికి సరైన చికిత్స లేదు. పశు వైద్యశాలని సంప్రదించి చికిత్సను అందించుట ద్వారా వ్యాధిగ్రస్త జీవాలను కాపాడుకొనవచ్చును. పశు వైద్యుని సలహా మేరకు వ్యాధి లక్షణాలను బట్టి యాంటీ బయాటిక్ మందులు మరియు యాంటీ పైరటిక్ మందులు వాడుకోవాలి. నోటి పుండ్లు తగ్గడానికి బోరిక్ ఆసిడ్ కలిపిన గ్లిజరిన్ ను పూయాలి. మేత మేయని జీవాలకు జావ, అంబలి త్రాగించడం చేయాలి.

### వ్యాధి నివారణ:

పి. పి. ఆర్. వ్యాధి అంటువ్యాధి కావున వ్యాధి సోకిన జీవాలను వెంటనే ఆరోగ్యవంతమైన జీవాల నుండి వేరు చేసి చికిత్స అందించాలి. కొత్తగా కొనుగోలు చేసిన జీవాలను కొన్ని రోజులు వేరుగా ఉంచి వ్యాధి లేదని నిర్ధారించిన తర్వాతనే మందలో కలపాలి. ఈ వ్యాధిని నివారించడానికి వ్యాధి సోకక ముందే పి. పి.ఆర్. టీకాలు వేయించాలి ముఖ్యంగా ఈ వ్యాధి సంవత్సరం వయస్సు లోపు ఉన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది కావున వాటికి తప్పనిసరిగా టీకాలు వేయించాలి. టీకాలను 4 నెలలు ఆపైన వయస్సు ఉన్న గొర్రెలు, మేకలు అన్నింటికి 1 మి.లీ. చొప్పున చర్మం కింద వేయించాలి. తద్వారా పి పి ఆర్ వ్యాధి రాకుండా అరికట్ట వచ్చును.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

పండుగలను భక్తి భావంతో నిర్వహించుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారుల, సమన్వయ సమావేశం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ: ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండపాల్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండపాల్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ - ఉన్ -నబి ఒకెరోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, బారీకేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్, మాట్లాడుతూ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. పారిశుధ్యం మండపాల వద్ద, నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దురదృష్టకర సంఘటన ల జరగకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లావ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నేరు వగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రేన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్



తుర్కపల్లి, ఆగస్టు 23 (లోకల్ గైడ్)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనులు జరిగినంతవరకు ఫోటోలు కాప్చర్ పూర్తి చేశారా లబ్ధిదారులకు వాళ్ళ ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు. గ్రామంలో రెండు ఇండ్ల లబ్ధిదారుల పేర్లు తప్పు పడ్డాయని తెలపడంతో వెంటనే కరప్షన్ చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వంగ కరుణాకర్ రెడ్డి, చాడ కరుణాకర్ రెడ్డి ,వట్టిపల్లి కృష్ణ, రత్నాల చంద్రశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కర్ర పూజ



లోకల్ గైడ్ న్యూస్ మిడ్జిల్ 23:వినాయక ఉత్సవాలలో భాగంగా వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపానికి శనివారం వ్యాపార సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, స్థానిక వ్యాపారులతో కలిసి కర్ర పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం కమిటీ సభ్యులు ఎల్మశెట్టి శ్రీనివాసులు రాజేశ్వర్ , గంజి శేఖర్, శోభన్ రెడ్డి, భాస్కరాచారి, ఏకే కృష్ణ గౌడ్, ఆచారి,జహంగీర్, శంకర్ ,శ్రీనివాసులు, కేశవ్, బాల్ కిషన్, నరసింహ , దేవుల తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్లతో మేడారం-2026 సమీక్ష సమావేశం



కరీంనగర్ జోన్ ఈ డి పి. సోలమన్

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):కరీంనగర్ జోన్ ఈ డి పి. సోలమన్ ఆధ్వర్యంలో వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయం నందు కరీంనగర్ జోన్ లోని రీజినల్ మేనేజర్లతో మేడారం-2026 సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. సమావేశంలో ఈ డి సోలమన్ మాట్లాడుతూ రీజినల్ వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది అన్నారు. మేడారంజాతర-2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జాతర జరగనుందని జాతరకోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కొరకు చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపవలసిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు, సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జాతరలో అనగా 2024 మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్ వలన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ఈ ట్రాఫిక్ జామ్ కి కారణం సొంత వాహనాలు విరివిగా రావడమే. ప్రైవేటు వాహనాలు నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ వల్ల ట్రాఫిక్ జామ్ జరిగి మహిళలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ప్రైవేట్ వాహనాల వల్ల జాతర సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయి. కావున అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం వర్తిస్తుందని తెలిపారు. అధికారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం గురించి ప్రయాణికులు అందరికీ తెలియజేయాలని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డి. విజయభాను ,వరంగల్ రీజనల్ మేనేజర్ , బి రాజు ,కరీంనగర్ రీజనల్ మేనేజర్ , భవాని ప్రసాద్ అదిలాబాద్ రీజనల్ మేనేజర్, ఏ సరిరాం ,ఖమ్మం రీజనల్ మేనేజర్లు , భాను కిరణ్ ,డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఓ), మహేష్ ,డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఎం), ఏ రవీందర్, ఏవో, బిఆర్ సింగ్ ఈ ఈ, భూపతిరెడ్డి, డిప్యూటీ ఆర్ ఎం ( ఓ) కరీంనగర్, మధుసూదన్, డిప్యూటీ ఆర్ ఎం (ఓ), ధరమ్ సింగ్, రవిచంద్ర, శ్రీమతి అర్పిత, శివకుమార్, శ్రీరాం ప్రసాద్ డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు .

## బస్వాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ



కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలో గల బస్వాపూర్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మిక తనఖీ చేశారు . ఇట్టి ఆకస్మికతనికిలో భాగంగా జిల్లా కలెక్టర్ బస్వాపూర్ లోని ఆరోగ్య ఉప కేంద్రం లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను



అడిగి తెలుసుకున్నారు . గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు , వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు . అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్యా ప్రోగ్రాం ఆఫీసర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు భిక్నూర్ వైద్యాధికారి డా.యేమీమా ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం

**ఉపాధ్యాయుడు దివంగత కుంచెం శ్రీశైలం పేరిట ఆయన కుమారుడు విజయ్ కుమార్ విరాళం..**

**ఎమ్మెల్యే చేతికి చెక్కు అందజేత.. అభినందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )అక్షరధాతగా, ఉపాధ్యాయుడిగా దశాబ్దాల పాటు సేవలు అందించిన తన తండ్రి జ్ఞాపకార్థం తనయుడు విద్యాసంస్థకు భారీ విరాళాన్ని ఇచ్చి తన ఔదార్యాన్ని చాటాడు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చెందిన షాద్ నగర్ వాసి



విజయ్ కుమార్ తన తండ్రి దివంగత కుంచెం శ్రీశైలం పేరిట షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. విజయ్ కుమార్ తండ్రి తనకు గురువు లాంటి వారని, అతని తల్లితండ్రులను సొంత కొడుకులా చూసుకునేదని తెలిపారు. అతని సోదరుడు తనతో పాటు చదువుకున్నాడని, వారి కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందని వెల్లడించారు. ఈరోజు కళాశాల కోసం సాయం చేసేందుకు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులదే- ఎస్సై రాజేష్



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):- జనగామ లోనిస్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలోని విద్యార్థుల యొక్క నాయకత్వ లక్షణాలను వెలికి తీసే పనిలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులకు లీడర్స్ ఎన్నికలను నిర్వహించి వారిలో గెలిచిన వారికి ఈరోజు పాఠశాలలో బాధ్యతలను అప్పగించడం జరిగింది.. ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎస్సై రాజేష్ పాల్గొని వారికి బ్యాడ్జెస్ ఇచ్చి వారిని అభినందించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థుల పై చాలా ఉంది అని విద్యార్థులు అన్ని విషయాలలో అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ సమాజానికి ఎనలేని కృషి చేయాలని, మత్తు పదార్థాలు చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సమాజంలో ఎవరైనా ఇలాంటి అలవాట్లు ఉన్న వారిని మంచి దారిలో నడిపించే బాధ్యత కూడా విద్యార్థులపై ఉన్నదని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎన్నో కష్టనష్టాలకు ఓడ్చి వారిని చదివిస్తున్నందుకు వారికి పేరు ప్రతిష్టలు తేవాలని ప్రసంగించడం జరిగింది అలాగే పాఠశాల ప్రిన్సిపల్ బసాని శ్రీధర్ రెడ్డి పసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అని పాఠశాల దశలోనే వారికి అన్ని విధాల విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు దీనిలో పిఈటి శ్రీధర్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత తోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుని తీవ్ర ఆగ్రహం




నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు ఎరువుల కోసం గంటల తరబడి క్యూ కట్టాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమని ఆయన ధ్వజమెత్తారు.రైతులను పట్టించుకోని ప్రభుత్వాలు:దేశంలోనే అత్యధికంగా వరి పండించే తెలంగాణకు ఎరువుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని సయ్యద్ హైదర్ ప్రశ్నించారు. రాజకీయ విభేదాల కారణంగా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. రబీ సీజన్‌కు యూరియా అత్యవసరం అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అందినట్లు ఆయన తెలిపారు.బ్లాక్ మార్కెట్‌పై చర్యలు శూన్యం:ప్రభుత్వ పెద్దల అండతో కొంతమంది బడా వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సయ్యద్ హైదర్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని, లేకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాధిక్, వినోద్, హైమద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ పార్లమెంటేరియన్, నల్లగొండ పార్లమెంట్ మాజీ సభ్యులు, సిపిఐ అఖిల భారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ ఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్).ఉత్తమ పార్లమెంటేరియన్, నల్లగొండ పార్లమెంట్ మాజీ సభ్యులు, సిపిఐ అఖిల భారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని లిజిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికరి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి ఉద్యమంతో ప్రారంభమైన ఆయన జీవితం సిపిఐ అఖిలభారత కార్యదర్శి వరకు పనిచేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అఖిలభారత కార్యదర్శి ఉన్న సమయంలో నాటి ఎన్డీఏ, మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను ఏకం చేయడంలో తన పాత్రను పోషించారని, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలకు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి 1998, 2004లో ఎన్నికయ్యారని చెప్పారు. అలాగే 1999, 2009లలో పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ఉద్యమించారని, తను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న కాలంలో అటవీ హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం విద్య హక్కు చట్టం అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందాలని పార్లమెంట్లో తన గళం వినిపించారని గుర్తు చేశారు. పలు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల్లో సభ్యులుగా, కొన్ని కమిటీలకు చైర్మన్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగునీటి సమస్యపై అనేక ఉద్యమాలు, విద్యుత్ పోరాటంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. కమ్యూనిస్టులను ఐక్యం చేయడంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన మరణం సిపిఐ తో పాటు ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని, ఆయనకు మరోసారి విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీకి ప్రగాఢ సానుభూతిని సిపిఐఎం నల్లగొండ జిల్లా కమిటీ తెలియజేస్తుందని చెప్పారు.

## వర్షానికి చెదిరిపోయిన రహదారి రాకపోకలకు అడ్డంకి

గుంతల మయంగా మారిన ...

చేన్నారెడ్డి గూడ చెగిరెడ్డి ఘనపూర్ రహదారి

తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొకచోట జాకారం నుంచి గుంజలపాడు రహదారి కూడా వర్ష ప్రభావానికి తీవ్రంగా దెబ్బతింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు . వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే మా ఉద్యమాన్ని విస్తృత పరుస్తామని హెచ్చరించారు.ఇక బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... రోడ్డుపై తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారింది. అందుకే అధికారులు రాకపోకలు నిలిపివేయమని ఆదేశించారు. రోడ్డు సరిగా మరమ్మతులు చేస్తే మళ్లీ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ....ప్రతిరోజూ పల్లెలో నుంచి బయటకు వెళ్లడానికి రహదారి లేక మాకు పాదయాత్ర తప్పడం లేదు. అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర సమయంలోనూ ఇక్కడి నుంచి బయటికెళ్లడం కష్టతరమైందని వాపోయారు.ఈ సమస్యపై స్థానిక నేతలు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి గొబ్రియ నాయక్,



ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు బిఆర్ఎస్ పార్టీ చింతకుంట తండా అధ్యక్షులు మాన్యా నాయక్, చందు నాయక్, స్థానిక నాయకులు,కుమార్ నాయక్ శ్రీను ప్రవీణ్ శ్రీను స్పందిస్తూ... రోడ్డు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే మరమ్మత్తులు చేపట్టి రవాణా సౌకర్యాలు సజావుగా కొనసాగేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తులు తక్షణమే చేయకపోతే ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ విద్యార్థులతో గ్రామస్తులతో ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## సంక్షేమ వసతి గృహాలలో ఆహారం తాగునీటి నాణ్యత సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై కలెక్టర్ సమావేశం



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)విద్యార్థుల సంక్షేమంలో సిబ్బంది సమన్వయం విబేధాలు కారణంగా విద్యార్థుల ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారుశనివారం క్యాంపు కార్యాలయం నుండి సంక్షేమ వసతి గృహాలలో ఆహారం తాగునీటి నాణ్యత సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై క్లస్టర్ అధికారులు హాస్టల్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కెజిబివి సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి నాణ్యమైన భోజనం విద్యను అందిస్తుంటే కొంత మంది ఉపాధ్యాయులు సిబ్బంది సమన్వయ లోపం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముందు హెచ్చరికలు ఉండవని, సస్పెండ్ చేయడమే ఉంటుందని, నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలో నూతన ఆహార మెనూను సైతం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. వసతి గృహాల్లో ఆహారం సౌకర్యాలు కల్పన పర్యవేక్షణకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని సోమవారం నుండి క్లస్టర్ పోలీస్ అధికారులు ప్రతి హాస్టల్ తనిఖీ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని విధుల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లి తండ్రులకు దూరంగా హాస్టళ్లలో ఉంటూ విద్యార్థులు చదువుకుంటున్నారని వారిని మంచిగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పర్యవేక్షణకు నియమించిన క్లస్టర్, ప్రత్యేక, పోలీసు అధికారులు సంయుక్తంగా ప్రతి సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన, వంటగది, సామాన్లు భద్రపరచు స్టోర్ రూము, కూరగాయలు, పాలు, ఇతర సామాగ్రిని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకోవాలని ఏదేని సమస్య ఉంటే ఉపాధ్యాయులతో మాట్లాడి సమన్వయ లోపాలను గుర్తించాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజనం పరిశీలించాలనీమండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు పడే అర్బన్ రెసిడెన్షియల్ కెజిబివి కొరికిషాల ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి ఆర్డీఓ రవి డిఈఓ రాజేందర్ ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న అన్ని సంక్షేమ హాస్టళ్ల ప్రత్యేక అధికారులు అన్ని శాఖల సంక్షేమ శాఖల అధికారులు కో ఆర్డినేటర్లు ప్రధానోపాధ్యాయులుఎస్వోలు వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి చేయూత

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 24 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన తల్లితండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ మహేశ్వరి వివాహం సందర్భంగా కుటుంబ పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 10,000 పదివేలు ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈసందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్,శేఖర్,శ్రీను లతో పాటు ఝాన్సీ,గంగా తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలోని బిక్నూర్ మండల పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బస్వాపూర్ పాఠశాలను సందర్శించారు . పాఠశాలలో ఉపాధ్యాయుల ,విద్యార్థుల హాజరు ను పరిశించారు . పాఠ్య పుస్తకాల పంపిణి , మధ్యాహన భోజనం



అమలును తెలుసుకొన్నారు . విద్యార్థుల తరగతి గదుల్లోనికి వెళ్లే వారు నేర్చుకొంటున్న చదువు , జీవితంలో వారి గోల్ తదితర అంశాలు వారిని అడిగి తెలుసుకొన్నారు . విద్యార్థులచే బ్లాక్ పై పాఠ్య పుస్తకాల్లో గల బొమ్మలను వహించి జవాబులను రాబట్టారు . మంచిగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదుగాలని హితబోధన చేశారు . పాఠశాలలో మధ్యాహన్న భోజనం విద్యార్థులకు సక్రమంగా వడ్డించాలని సూచించారు . ఆ తర్వాత బస్వాపూర్ గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్ పరిశీలించారు . ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా , వాటికి సంబంధించి ఇటుక ,ఇసుక అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో 41 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరి కాగా , వాటిల్లో 33 ఇండ్లు నిర్మాణం వివిధ దశల్లో ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు

## రెసిడెన్షియల్ పాఠశాల మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు విషం కలిపిన ఉపాధ్యాయుడు

11 మంది విద్యార్థులకు అస్వస్థత

విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యనారాయణ మరియు జిల్లా కలెక్టర్

విభేదాలతో పిల్లల మీద ప్రయోగం చేస్తే ఉద్యోగం నుండి తీసేస్తాం హెచ్చరించిన ఎమ్మెల్యే





భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుక్రవారం కలుషిత మంచినీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.ఈ ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాలను వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురయ్యామని తెలిపారు. ఉపాధ్యాయులు తమను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు.అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల సైన్స్ టీచర్ రాజేందర్ మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నాడని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయులను వంట మనిషిని సస్పెండ్ చేయడంతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు సత్యనారాయణ రావు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన పేద కుటుంబాల విద్యార్థులను తల్లితండ్రులు చదివించుకోవాలన్న ఉద్దేశ్యంతో వసతి గృహాల్లో ఉంచుతున్నారని పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మొగుల్లపల్లి మండలంలోని కొరికిషాల కెజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎస్వో విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు సూర్య ప్రకాష్ వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ప్రతి హాస్టల్ ను ప్రత్యేక అధికారులు పోలీస్ సిబ్బంది తనిఖీలు చేసి విద్యార్థులతో ముకాముఖి కావాలని వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలోమెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.24 గంటలు నిరంతరాయ వైద్య సేవలు అందించాలని వైద్యుల పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డీఈఓ రాజేందర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య



వరంగల్ (లోకల్ గైడ్ ) : గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మున్సిపాలిటీలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వర్ధన్నపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, హిందూ, క్రిస్టియన్, ముస్లిం మత పెద్దలతో వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరసయ్య



మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గణపతి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు, సభ్యులు గణేష్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. గణపతి మండపాలను ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కలెక్షన్ కు ఎలక్ట్రిసిటీ అధికారుల పర్మిషన్ తీసుకోవాలని, మైక్ కు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని, ఎలాంటి డీజేలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి లేదని తెలిపారు. గణపతి నిమజ్జనం సందర్భంగా చెరువులు దగ్గర ఈత వచ్చినవారే ఉండి జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని, అన్ని శాఖల అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు,పాలకుర్తి సీఐ జానకిరామ్ వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ ,ఎస్.ఐ లు సాయిబాబా, రాజేందర్,రాంచరణ్,సృజన కుమార్, పవన్, రాజు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమం



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా 730 మంది విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్ ఎస్ పి ఎల్ పదవి కోసం 6 గురు విద్యార్థులు పోటీలో నిలవగా 10వ తరగతి విద్యార్థి ఎస్ అర్చిత్ తమ సమీప అభ్యర్థి బి.చందు పై 74 ఓట్లు అధిక్యంతో విజయం సాదించారు అలాగే అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ ఏ ఎస్ పి ఎల్ విభాగంలో 6 మంది విద్యార్థినిలు పోటీలో నిలవగా 10 వ తరగతి విద్యార్థిని %ఎ%. అస్మిత తమ సమీప విద్యార్థిని ఎమ్ ఉమామహేశ్వరి పై 90 ఓట్లు అధిక్యంతో విజయం సాదించారు. అనంతరం పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస రెడ్డి, హెచ్ఎం సిహెచ్ శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్ ఏ రాజుకుమార్ పాల్గొని విజేతలను అభినందించి వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో జరుగుచున్న ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా ఓటు హక్కు అనేది తమ భాద్యతగా బావించి దేశాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని అవకాశం వస్తే మీరు కుడా భవిష్యత్తులో రాజకీయాలోకి రావాలని అవినీతి వ్యవస్థను మార్చి స్వార్ధ రాజకీయ నాయకులకు స్వస్తి పలికి మంచి సుపరిపాలన అందించాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయోత్సవాలు జరుపుకొన్నారు

## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం



లోకల్ గైడ్, గండిపేట్: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పలు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ బి శరత్ చంద్ర ఆధ్వర్యంలో శనివారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ సమీక్ష సమావేశంలో హెచ్ఎమ్డబ్ల్యూఏ, విద్యుత్, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, నీటిపారుదల శాఖ, అధికారుతో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. వచ్చే వినాయక చవితి పండుగ నిమజ్జనాల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. బీజేఎంసీ పరిధిలో గణేష్ నిమజ్జనాల కోసం పీరంచెరువు, కిస్మత్పూర్ బ్రిడ్జి వద్ద ఏర్పాట్లపై పరిశీలించాలని అధికారులకు సూచించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇంట్లో వెరిఫికేషన్, నూతన రేషన్ కార్డుల ఎంపిక, పకడ్బందీగా నిర్వర్తించాలని కోరారు. ప్రతి వార్డుల్లో పచ్చదనం పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాల ప్రభావంతో మంచినీటి, వీధి దీపాల వంటి సమస్యలను ప్రజలకు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. వర్షాకాల నేపథ్యంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని వార్డులలో వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమానికి చేపట్టాలన్నారు.అక్రమ నిర్మాణ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన అభివృద్ధి పనుల అంశాలపై ఉన్నత అధికారులతో చర్చించినట్లు కమిషనర్ బి శరత్చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు నగర పురపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఐ కి వితపత్రం అందజేసిన టి పి యు ఎస్ నాయకులు



మిడ్జిల్ ఆగస్టు 23 (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 23వ తేదీన అమలులోకి తెచ్చిన జీవో నెంబర్ 28కి వ్యతిరేకంగా పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ అంబికకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అద్యక్షులు రాజశేఖర్ , ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కరుణాకర్, శివ ప్రసాద్, రాజేష్, రఘు,దితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి

### అందరు కలిసి చదువుకునేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.!



( లోకల్ గైడ్ షాద్ నగర్ )విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో రాణించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.. శనివారం కొందుర్గు మండలంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,, గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా విద్యను నిర్లక్ష్యం చేస్తూ, పాఠశాలలో సరైన గదులు, టాలెట్స్ గానీ లేని దుస్థితి ఏర్పండిందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు విదేశీ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉదేశ్యంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను తీసుకరావడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు మెదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఉమ్మడి కొందుర్గు మండలం పూర్తిగా వెనుకపాటుకు గురైన కారణంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో భాగంగా 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు.



**మండలానికి మరిన్ని నిధులు మంజూరు.!**

ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరూ సక్రమంగా పనిచేస్తేనే అభివృద్ధి అనేది సాధ్యమవుతుంది అందుకే త్వరలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో పాటు కొందరు స్టేడియాన్ని కూడా త్వరలో పూర్తి చేసుకుందామని అన్నారు మండల నాయకులను ఉద్దేశించి మీరు పని చేయండి నాతో పని చేయించుకోండి అని అన్నారు అభివృద్ధిలో అన్ని మండలాలు పోటీపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.నాయకుల సహాయ సహకారాలు ఇలాగనే ఉంటే త్వరలో నియోజకవర్గానికి ఎయిమ్స్ హాస్పిటల్,ఇండస్ట్రియల్ పార్కును ముఖ్యమంత్రిచే మంజూరు చేయించుకునే ప్రయత్నం చేద్దామని అన్నారు.

**కొందుర్గు మండలం ప్రజల అదృష్టం.!**

అందరి నాయకులు బాగా కష్టపడి పనిచేస్తుడటం శుభపరిణామం అన్నారు ఎమ్మెల్యే శంకర్.అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి తో స్వయంగా శంకుస్థాపన చేసుకోవడం కొందుర్గు మండలం ప్రజల అదృష్టం అన్నారు.అందరూ బాగా పని చేయండి, నాతో పని చేసుకోవాలని కోరారు.నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలంటే ప్రతి ఒక్కరు కలసి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,ఆరు మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీలు జెడ్పీటీసీలు వివిధ శాఖలకు చెందిన అధికారులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నాల ఎర్రగుంట చెరువును పునరుద్ధరించాలి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మండల%శీ% కన్నాల గ్రామ శివారులోని ఎర్రగుంట చెరువుకు గండికొట్టిన తిరుమల వెంచర్,తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు రైతు,కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దాదాపు 6దశాబ్దాలకు పూర్వం నుండే ఈ ఎర్రచెరువు ఉందని,ఈ చెరువు కింద సుమారు 50నుండి60 ఎకరాల పొలాలకు సాగునీరు అందుతుండేదని,అదేవిధంగా ఈ ఎర్రచెరువులో మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారని,మేతకు వెళ్లిన పశువులు,మేకలకు నీరు,పచ్చిక గడ్డి ఉండేదని తెలిపారు.ముఖ్యంగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడానికి దోహదపడేదని,అంతేకాకుండా చెరువు కట్ట వెంట 20,30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కల్లు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవని,అలాంటి చెట్లను కూకటి వేళ్ళతో తీసివేసి గౌడ్ సోదరుల ఉపాధిని నాశనం చేశారని ఆరోపించారు.కాగా తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020,2021కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జెసిబిలతో కూల్చి గండి కొట్టి చెరువు మత్తడిని పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారని తెలిపారు.ఈ విషయమై స్థానిక మత్స్యకారులు,గీత కార్మికులు,గ్రామ రైతులు సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వారు సరిగా స్పందించలేదని,అంతేకాకుండా కనీసం ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు అని అన్నారు.ఈనెల18న రైతు ప్రజా సంఘాల ఫిర్యాదు,మాజీ సర్పంచ్,గ్రామ ప్రజల ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశానుసారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనతో యంత్రాంగం కదిలి గత 4రోజులుగా సర్వే జరుపుతున్నారని అన్నారు.చెరువు భవిష్యత్తు సర్వే,ఇరిగేషన్ అధికారులపై ఆధారపడి ఎర్రగుంట చెరువు భూమి11ఎకరాలు సర్వేనెంబర్ 45లోనే చూపించి,చెరువులకు నీరు వచ్చే కెనాల్ కాలువ మాత్రం వేరే సర్వేనంబర్ నుండి దాని పరిగణలోకి తీసుకోకుండా పని కానిచ్చేసాం అనే విధంగా సర్వే కొనసాగుతోందని ఆరోపించారు.దీంతో భవిష్యత్తులో ఎర్రగుంట చెరువుకు కబ్జా ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎర్ర చెరువు,మత్తడి,కట్ట ధ్వంసం,భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు మత్తడి ధ్వంసం,చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై,వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తాము చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహిచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మణి రామ్ సింగ్,ఎండి చాంద్ పాషా,గోగర్ల శంకర్ శంకర్,అంబాల మహేందర్,గోడిసెల లక్ష్మి,దుగుట రాజకుమార్,చొప్పదండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు'

## స్త్రీని ఓ శక్తిగా కొలిచే విధానమే బోనాల ఉత్సవాలు

## తెలంగాణ బోనాలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్

విట్యాల గ్రామంలో మైసమ్మ,

పోచమ్మ బోనాలలో పాల్గొన్న రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )స్త్రీని ఓ శక్తిగా, ఓ దేవత మూర్తిగా కొలుస్తూ భక్తి భవనతో నిర్వహించే ఉత్సవాలే మన తెలంగాణ బోనాల ఉత్సవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలంలో విట్యాల గ్రామంలోని మైసమ్మ, పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనాల ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. ప్రతి యేటా తెలంగాణ వ్యాప్తంగా ఆషాడం, శ్రావణ మాసాలలో గ్రామదేవతలను ప్రత్యేకంగా పూజిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల పర్వదినాన్ని నిర్వహించుకోవడం మన తెలంగాణ సాంస్కృతికి నిదర్శనమని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పాటు అనంతరం బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, ప్రపంచ స్థాయిలో



తెలంగాణ బోనాలకు ప్రత్యేక స్థానం ఉందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి దయవల్ల పాడిపంటలు పుష్కలంగా పండాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బోనం అంటేనే మన ఆడబిడ్డ, మన ప్రకృతికి సూచిక అని, మన మహిళలను గౌరవించుకునే విధానం మన తెలంగాణలో గొప్పగా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ జయశ్రీ చంద్రశేఖర్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, రంగయ్య గౌడ్, బిశ్వ రామకృష్ణ, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నగరం శ్రీనివాస్, ఒగ్గుల రవి యాదవ్, కిరణ్ కుమార్ గౌడ్, రవి నాయక్, రాజు నాయక్, రాజు, శ్రీరాములు, వాహబ్, మైను, శంకర్, జవాజీ రమేష్, జవాజీ శంకర్, నర్సింలు, పూర్య నాయక్, వెంకట్ నాయక్, ఆర్. నర్సింలు, రాఘవేందర్, జనార్దన్, ప్రశాంత్, కె. రామచంద్రయ్య తదితరులు గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## చంద్రుగొండ దమ్మపేటలో గ్రంథాలయ నిర్మాణానికి సహకరించండి

గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట : లోకల్ గైడ్ : చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి, మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్, శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్ కు నగదు బహుమతి

## అంతర్జాతీయ స్థాయి కరాటే లో గెలుపొందిన హరీష్

ఇండియన్ హైట్స్ స్కూల్ యజమాన్యం నగదు బహుమతి అందచేత



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఇండియన్ హైట్స్ స్కూల్ లో చదువుతున్న హరీష్ ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించడం జరిగింది. హరీష్ పాల్గొన్న కుమితే మరియు కటాస్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రెండు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడం జరిగింది. దీంతో ఇండియన్ హైట్స్ స్కూల్ యాజమాన్యం హరీష్ కి 5000 రూపాయలు నగదు బహుమతిని అందించడం జరిగింది. ఇండియన్ హైట్స్ స్కూల్ చైర్మన్ భువనేశ్వర్ మరియు దాక్షాయిని చేతుల మీదుగా విద్యార్థికి నగదు బహుమతి అందించడం జరిగింది. విద్యార్థులు చదువుతోపాటు కరాటే లో కూడా రాణించాలని, కరాటే వల్ల శారీరకంగా మానసికంగా విద్యార్థు లు దృఢంగా తయారవుతారని అందువలన విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు స్కూల్ చైర్మన్ భువనేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సాయినాథ యాదవ్, ఉత్తేజ్, విద్యార్థి యొక్క తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మరణం కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)..సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశంలోని కమ్యూనిస్టు పార్టీలకు తీరనిలోటు అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు అన్నారు.శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మృతికి సంతాపం తెలియజేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతు కమ్యూనిస్టు ఉద్యమాల్లో తనదైన పోరాట పటిమ చూపిన ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని,విద్యార్థి ఉద్యమ నాయకుడుగా15సంవత్సరాల వయసులోనే సురవరం విద్యార్థుల సమస్యలపై ఉద్యమం ప్రారంభించారని,కర్నూలులో పెద్ద విద్యార్థి ఉద్యమానికి నాంది పలికారని అన్నారు.తెలంగాణ పోరులో 2009లో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఆయన మద్దతు పలకడమే కాదు పార్టీని సైతం ఒప్పించారని,పార్టీ శ్రేణులు ఉద్యమంలో మమేకమయ్యేలా ప్రోత్సహించారని,ఎస్సీ వర్గీకరణపై పలుమార్లు పార్లమెంటులో ప్రస్తావించి చట్ట సవరణకు డిమాండ్ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్,సతీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు



మిడ్జిల్ ఆగస్టు 23 (లోకల్ గైడ్): అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మిడ్జిల్ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి లు తాసిల్దార్ యూపీ రాజుకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్దపు హామీలతో మోసపోయిన తెలంగాణ ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని వారన్నారు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల పెంపుకై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల హామీల అమలు కోసం పోరాటాలు చేస్తామని వెనదిరిగేది లేదని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటరెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు నరేందర్, ప్రధాన కార్యదర్శిలు వాసుదేవ్ శేఖర్ , నరేష్ మావిళ్ళ వెంకటయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్ర శేఖర్ రెడ్డి , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు అంజి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, మండల ఉపాధ్యక్షులు ఎల్లయ్య, దామోదర్ రెడ్డి,మండల కోశాధికారి భీమయ్య, విష్ణు నాయక్,బుచ్చయ్య, వట్టెం భీమయ్య, హుస్సేన్, వస్పుల్ ఆంజనేయులు, బిర్లా శేఖర్, విష్ణు, నరేష్, రిషి కుమార్, లింగం,సతీష్, ఆంజనేయులు, చంద్రశేఖర్, జంగయ్య, గణేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

## దొంతికుంట చెరువు హద్దులలో ఎర్ర జెండాలు జాయింట్ సర్వే కోసమే అంటున్న ఇరిగేషన్ అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట : లోకల్ గైడ్ : పట్టణంలోని దొంతికుంట చెరువు హద్దులలో ఇరిగేషన్ అధికారులు ఎర్ర జెండాలు పాతారు. సంవత్సరాల తరబడి, అనేక ఆక్రమణలకు గురైన దొంతికుంట చెరువును కాపాడాలంటూ అనేకమంది ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. దొంతికుంట చెరువును కాపాడాలంటూ దినపత్రికల్లో వార్తలు కూడా అనేకం వచ్చాయి. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అశ్వారావుపేట పట్టణంలో మార్నింగ్ వాక్ ద్వారా దొంతికుంట చెరువును సందర్శించి అధికారులకు అనేక సూచనలు చేసిన విషయం, దొంతికుంట చెరువు ఆక్రమణ లు తొలగించి దొంతికుంట చెరువును సుందరంగా తీర్చిదిద్దుతామంటూ ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగానే ఇరిగేషన్ అధికారులు ప్రస్తుతం దొంతికుంట చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ లో ఎర్రజెండాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దొంతికుంట చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలో జెండాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే రెవెన్యూ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహిస్తామని, అనంతరం ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టబోతుందని ఇరిగేషన్ శాఖ ఏఈ మీడియాకు తెలిపారు. అశ్వారావుపేట ప్రజానీకం, అనేక ఉద్యమ సంస్థలు, దొంతికుంట చెరువు ఆక్రమణలను నివారించి దొంతికుంట చెరువును కాపాడాలని అనేక ఉద్యమాలు కూడా జరిగినవి. మీడియాలో సైతం అనేక వార్తలు వచ్చాయి. ఇంత కాలానికి దొంతికుంట చెరువు రూపు రేఖలు మార్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందనే సూచనలు కనిపిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని దొంతికుంట చెరువు ఆక్రమణల గురి కాకుండా చూడాలని, ఆయకట్టు రైతులకు నిరంధించే విధంగా, అశ్వారావుపేట పట్టణంలో భూగర్భ జలాలను పెంచి త్రాగునీరు అందించే విధంగా, దొంతికుంట చెరువును పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## బిచ్కుంద పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



కామారెడ్డి ,లోకల్ గైడ్ :జిల్లాలోని బిచ్కుంద జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10 నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవతీసుకొని నిధులు మంజూరి చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . బిచ్కుంద జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 300 మందికి సరిపడు టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి రావడం జరిగింది. దీనితో జిల్లా కలెక్టర్ విద్యార్థుల అవసరం దృష్ట్యా జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ నిధుల నుండి 10 టాయిలెట్స్ బ్లాక్ నిర్మాణానికి 6 లక్షల 90 వేల రూపాయలు మంజూరు చేశారు . విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా మరుగుదొడ్లను నాణ్యతతో వేగంగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రాజు ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిధులు విడుదల చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు , గ్రామస్థులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైభవంగా శనేశ్వర స్వామికి శ్రావణ అమావాస్య తిలతైలా అభిషేక పూజలు

### పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: విశ్వవసు సంవత్సరం శ్రావణ మాసం కృష్ణ పక్షం శనివారం అమావాస్య నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక,అర్చన, తదియ ప్రత్యేక పూజలు,అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం శ్రావణ అమావాస్య తిథి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితంఉంటుందన్నారు. ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మధు గౌడ్




వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో గల వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్ హెచ్ ఓ ( ఎస్సై) ఎం సాయిబాబు ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మధుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# నేరాలపై సమీక్ష సమావేశం

### గణేష్ ఉత్సవాలును శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 23(లోకల్ గైడ్):పాలమూరు పోలీసు నేర సమీక్ష సమావేశం న్యాయం, శిక్షల శాతం పెంపుగా రాబోయే వినాయక చవితి పండగ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, ప్రజల సహకారం ఎస్పీ డి జానకి కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన అన్ని కేసుల్లో సమగ్ర విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఎస్సీ/ఎస్టీ యాక్ట్, ఉమెన్ అగైనెస్ట్ కేసులు మరియు పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు పెండింగులో ఉన్న కేసుల పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారుల నుంచి వివరాలు సేకరించి త్వరితగతిన డిస్పోజల్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేసును పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్టులు తయారు చేసి కోర్టులో సమయానికి చార్జ్




షీట్లు దాఖలు చేయాలని అన్నారు. బాధితులకు న్యాయం చేయడమే కాకుండా నిందితులకు శిక్షలు పడే శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా స్వాగతించి తగిన సేవలు అందించాలని తెలిపారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ తీర్పులు త్వరగా వెలువడేలా కృషి చేయాలని సూచించారు. హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన ప్రదేశాల్లో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాయింట్ బుక్స్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు . పట్టణాలు, గ్రామాలలో సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదో గుర్తించి వాటిని అందుబాటులోకి తేవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల సంఖ్య పెంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి నిందితుడి ఫింగర్ ప్రింట్స్ తీసుకోవడానికి పాపిలాన్ డివైస్‌ను వినియోగించాలని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో బ్లాక్ అయిన అమౌంట్లకు తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు కార్యక్రమాలు లో పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజల విశ్వాసం గెలుచుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ వంటి అక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. అధికారుల పనితీరును సమీక్షించి ప్రతి స్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. ప్రతి కేసులో న్యాయసమ్మతంగా పారదర్శక విచారణ జరగాలని ఎస్పీ అన్నారు. చవితి పండుగ. ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలి గణేష్ పండగను సందర్భంగా శాంతి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయాలని సూచించారు. పండుగ సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియా పర్యవేక్షణ పెంచి అపోహలు, తప్పు ప్రచారాలను అరికట్టాలని తెలిపారు. పండుగ నిర్వహణలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పండుగ ప్రదేశాలను పర్యవేక్షించాలన్నారు. అత్యవసర సందర్భాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, రామకృష్ణ, వుమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, ఐటీ కోర్ టీం రవి, ఎస్సై లు పి ఆర్ ఓ శ్రీనివాసులు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల బడ్జెట్ నిధుల దుర్వినియోగం పై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై ఆర్ డి ఓ స్థాయి అధికారితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మద్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల్లో జరుగుతున్న అవకతవకలపై 2018వ సంవత్సరం నుండి 2025 వరకు గల ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన మహాదేవపూర్ మండల వనరుల కేంద్రానికి చెందిన నిధులు ఎన్ని విడుదల అయిన వాటి గురించి వాటి వివరాలు పూర్తిస్థాయిలో ఖర్చు అయినాయా ఖర్చు చేసినట్లైతే వాటికి సంబంధించిన భౌతిక ఆధార ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అదేవిధంగా డిజిటలేషన్ లో భాగంగా వచ్చినటువంటి సాంకేతిక టివి, ఆధార్ కిట్లు, ప్రింటర్లు, ఎన్ని వచ్చాయి ఎన్ని వాడకలో ఉన్న, లేని వాటి వివరాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ వివరాలు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు సంబంధించిన 2018 నుండి 25 వరకు వచ్చినటువంటి బడ్జెట్ కి సంబంధించిన వివరాల కాపీ మరియు కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ ఎంస్ నుండి జమచేసిన పిపిఏ కాపీలు వాటి వివరాలు తెలియాలని అన్నారు. మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న, పనిచేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సిసిహెచ్ యొక్క జాబితా, వారి ఖాతాలతో సహా అలాగే ప్రభుత్వం చెల్లిస్తున్న భృతి వివరాల నకలు కాఫీలు మండల వనరుల కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది యొక్క విద్యార్హలు మరియు హోదాతో కూడిన వివరాలు మరియు ఖాళీల వివరాలు అలాగే వారి యొక్క విధి నిర్వహణకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అంతే కాకుండా వృత్యంతర శిక్షణలో భాగంగా 01-05-2025 నుండి 30-05-2025 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి వచ్చిన నిధులు మరియు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నకలు ప్రతులు ఇవ్వగలరు.అని ఈ విద్యా సంవత్సర ప్రారంభంలో మహాదేవపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధులు దారి మళ్లించిన విషయాలపై వార్త పత్రికలలో వచ్చిన కథనాలకు సంబంధించి పై ఉన్నతాధికారులు స్పందించి ఆదేశించారా ఒకవేళ విచారణకు ఆదేశించినట్లైతే విచారణ అధికారిగా ఎవరిని నియమించారు. ఒకవేళ విచారణ జరిగితే అట్టి విచారణలో వెలువడిన అంశాలకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. పైన తెలిపిన వివరాలు ఆర్ టి ఐ యాక్ట్ 2005, 6(1)ప్రకారం సదరు నకలు కాఫీలు ఇవ్వగలరని ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ బానోతు నరేష్, జిల్లా సలహాదారులు గంట రాజయ్య, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మేరుగు శంకర్ భూపాలపల్లి మండల చైర్మన్ కొర్రి శ్రీనివాస్,భూపాలపల్లి టౌన్ చైర్మన్ నాంపల్లి కుమార్, మహాదేవపూర్ మండల చైర్మన్ సంకె మధూకర్, మండల అడ్వైజర్ కారెంగుల బాబురావు, మండల కౌన్సిల్ మెంబర్ గడ్డం రాజు లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్

కొత్తగూడెం : లోకల్ గైడ్ :ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ తెలిపారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, కోశాధికారి వందనపు శ్రీధర్, జి. సత్యనారాయణ, కొల్లు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ ఎమ్మెల్యే ను సన్మానించిన బిజెపి నాయకురాలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ను బెల్లంపల్లి బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత శనివారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.గత 4రోజులుగా పోడు భూముల సమస్య పరిష్కారం కోసం,జీఓ నంబర్ 49ను శాశ్వతంగా రద్దు చేయాలని నిరవధిక సత్యాగ్రహ దీక్ష చేసి శుక్రవారం విరమించిన ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.గిరిజనుల పోడు భూముల హక్కుల కోసం ఆయన చేపట్టిన దీక్ష స్ఫూర్తిదాయకమని ఆయన ఆకాంక్ష ఫలించాలని ఆమె కోరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత..

### ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ) చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సిరిపంగి ఎట్టయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. శనివారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంస్థ తరపున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు తోడుగా ఉండటం ఆసరా సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి శ్రీను, గడగోజు ఎల్లా చారి, సిరిపంగి దశరథ, ఎల్లయ్య, మధు, హరికృష్ణ, శివసాయి, తదితరులు పాల్గొన్నారు

## మెగా రక్త దాన శిబిరం

### ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు



ఖమ్మం జిల్లా :సత్తుపల్లి : లోకల్ గైడ్ :సత్తుపల్లి జేవియర్ కాలేజీ ప్రాంగణంలో నిర్వకులు బ్రహ్మ కుమారి సమాజ సంఘసేవ ఆధ్వర్యంలో విశ్వ బంధుత్వ దినోత్సవ సందర్భంగా మెగా రక్త దాన శిబిరంలో



పాల్గొని రక్తం దానం వలన ఆపదలో వున్నా వారి ప్రాణాలు కాపాడటం కోసం ఉపయోగ పడుతుంది అని అది ఎంతో మంచి ఆలోచన అని దీన్ని ఏర్పాటు చేసిన బృందాని, రక్త దానం చేసిన పలువురునీ అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

## బీసీల రిజర్వేషన్ల కోసం ఆర్.కృష్ణయ్య దీక్ష దీక్షకు షాద్‌నగర్ బీసీ సేన మద్దతు షాద్నగర్ బీసీ సేన కార్యాలయంలో సమావేశం

### సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున తరలి రావాలని జాతీయ అద్యక్షుడు బర్క కృష్ణయ్య పిలుపు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )హైదరాబాద్‌లో ఈ నెల 25న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షను విజయవంతం చేయాలనే సంకల్పంతో షాద్‌నగర్ బీసీ సేన కార్యాలయం చటాన్‌పల్లిలో జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య హాజరై, బీసీల ఐక్యతను మరింత బలపరచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆయన మాట్లాడుతూ %-% "ఆర్.కృష్ణయ్య ఎన్నో దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఆయన ఉద్యమాల ఫలితంగానే విద్యార్థులకు హాస్టల్ వసతులు వంటి అనేక ప్రయోజనాలు అందాయి. ఇప్పుడు మన అందరం ఆయనకు అండగా నిలిచి, రిజర్వేషన్ల సాధనకు పెద్ద ఎత్తున సత్యాగ్రహ దీక్షలో పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు.సభలో పలువురు నేతలు మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా నిలిస్తేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు దీక్ష విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది



శ్రీనివాస్, నీయోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్, నియోజకవర్గ కోశాధికారి జమాల్పూర్ చందూలాల్, పట్టణ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, లీగల్ సెల్ ఇంచార్జి చీపిరి చంద్రశేఖర్, మరియు వివిధ మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు వివిధ నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## ఏజీ కళాశాలలో వ్యవసాయ అవగాహన వారోత్సవాలు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : రైతాంగానికి వ్యవసాయంలో అవగాహన వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ కళాశాల, ఆశ్వారావుపేట వారు ఆయా గ్రామాల్లో, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్, డాక్టర్ పి రవికుమార్ పాల్గొని పార్టీనియం వలన వచ్చే అనారోగ్య సమస్యలను అనగా శ్వాస కోశ మరియు చర్మ సంబంధిత సమస్యలను గురించి అలాగే వాతావరణ కాలుష్యం మరియు నేల కాలుష్యం వలన వచ్చే నష్టాలను గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే వయ్యారిభామ రహిత గ్రామాలుగా మార్చడంలో రైతులకి అవగాహన కార్యక్రమాలు కల్పించాలని వాటి వల్ల వచ్చే నష్టాలను వివరించాలని సూచించారు. వ్యవసాయ కళాశాలలో డి స్రవంతి, ఝాన్సీ రాణి వయ్యారి భామ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీనియం కలుపు నిర్మూలన, వ్యవసాయ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతుందని అని అసోసియేట్ డీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు ఐవి శ్రీనివాస రెడ్డి, డా రామ్ ప్రసాద్, డా జంబమ్మ, డా నీలిమ, డా. శిరీష, డా.శ్రవణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే పనులు

### రాష్ట్ర ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న



నిజామాబాదు ,లోకల్ గైడ్ : ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయడం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే జరగాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అన్నారు. శనివారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం జరిగింది. ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో వివిధ మరమ్మత్తు పనులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ఇంటర్ బోర్డు



కేటాయించిన నిధులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్, ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ తెరవాలని అన్నారు. మరమ్మతులు , అభివృద్ధి పనులు అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ఆన్లైన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో కళాశాలలలో చేరిన విద్యార్థుల డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల యు డైస్ పూర్తి చేయాలని అన్నారు . అలాగే అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. కళాశాలలో ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి సూచించారు . జిల్లాలో అన్ని కళాశాలలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంచేందుకు వారంలో ఒకరోజు కచ్చితంగా క్రీడలను నిర్వహించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అకడమిక్ సెల్ ప్రతినిధి నర్సయ్య, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు. అంతకు ముందు శనివారం ఉదయం జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి దాసరి వడ్డెన్న తో పాటు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ లు డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యాబోధన జరుగుతున్న తీరు, కళాశాలలో ఇంటర్ బోర్డు సూచించిన మేరకు నిర్వహణ తో పాటు అకాడమిక్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభయాత్ర.

### - వైభవంగా శ్రావణమాస భజన సమాప్తి.
### - బారి సంఖ్యలో పాల్గొన్న భక్తులు.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని బండమీదిపల్లి గ్రామంలో శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని హనుమాన్ శోభ యాత్రను అత్యంత భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరుపుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ప్రజలందరూ శోభ యాత్రలో పాల్గొని, పుర వీధుల గుండా భజన,చిటికెల భజన బృందాలతో కలిసి భక్తి పాటలు ఆలపిస్తూ వీధి వీధినా శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.కాగా గత నెల మొత్తం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ హనుమాన్ మందిరంలో భజన కీర్తనలు కొనసాగించిన భజన బృందాన్ని గ్రామస్తులు అందరు ఘనంగా సన్మానించారు. గతంలో చిటికెల భజన బృందానికి జిల్లాస్థాయి అవార్డు దక్కడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వృద్ధులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంత ప్రజలతో కుటుంబం యోజన పట్ల అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). గ్రామీణ ప్రాంత ప్రజలలో కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, బొడ్డుపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ,ఈడిడి,హై రిస్క్ రిజిస్టర్లు, ఐరన్ ఫోలిక్ మాత్రల పంపిణీ, డెలివరీలు, సీజనల్ వ్యాధుల వివరాలను పరిశీలించదమే కాకుండా డాక్టర్ తో అడిగి తెలుసుకున్నారు.కాగా శనివారం 65 మంది ఔట్ పేషెంట్లు పి హెచ్ సి కి వచ్చారు. సీజనల్ వ్యాధులతో వస్తున్న వారి వివరాలను డాక్టర్ విజయతో అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి ల ద్వారా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని చెప్పారు. గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా, పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఈ డి డి క్యాలెండర్ ను తు. చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలు అవగాహన లోపంవల్ల కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించరని, అందువల్ల వారికి కుటుంబ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పించాలని తెలిపారు .అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంటగది,డైనింగ్ లను పరిశీలించగా, కిచెన్ లో నుండి



వెళ్లే వృధా నీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం, అంతేకాక వాష్ రూమ్ ల ద్వారా బయటకు వెళ్లే మురుగునీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు . ఓపెన్ డ్రైనేజ్ వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలాగాకుండా చూడాలని ప్రిన్సిపల్ హనుమ కుమారిని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖతా ముఖి మాట్లాడుతూ చరిత్ర ,భౌగోళిక శాస్త్రం, జనరల్ నాలెడ్జి సబ్జెక్టులపై పలు విషయాలను అడిగి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు . జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, రేషన్ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



మహబూబ్నగర్ జిల్లా ఆగస్టు 23 (లోకల్ గైడ్):(దేవరకద్ర ) మూసాపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మూసాపేట్ మండల పరిధిలో ఉన్న గాజులపేట, ఇప్పలపల్లి గ్రామాలకు చెందిన రేషన్ కార్డ్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని, పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. పదేళ్లుగా



అధికారంలో ఉండి ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేదని, కొత్తకోట, దేవరకద్ర మున్సిపాలిటీలలో హాస్పిటల్ లను నిర్మించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, కొత్తకోట దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రాల్లో ఆసుపత్రుల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని ఆయన పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు.పదేళ్లలో బిఆర్ఎస్ అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు.కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమాల నిర్మాత సూరవరం....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు భావజాలం వైపు ఆకర్షితులై,విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారని బెల్లంపల్లి సిపిఐ నాయకులు అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం బాశెట్టి గంగారం విజ్ఞాన్ భవన్లో బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 3దఫాలు పనిచేసిన సమయంలో ఆయన కార్మికుల సంక్షేమం,పేద ప్రజల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్మించారని అన్నారు.ఆయన జీవితాంతం పీడిత వర్గాల పక్షాన పోరాడిన నాయకుడిగా,విలువలతో రాజీపడని రాజకీయవేత్తగా పేరు పొందారని,ఆయన రాజకీయ,సామాజిక సేవలు తెలంగాణలోని ప్రజలకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రసమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి,బొల్లం పూర్ణిమ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్పనర్సయ్య,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,బొంతల లక్ష్మీనారాయణ,బొల్లం తిలక్ అంబేద్కర్,కొంకుల రాజేష్,డిఆర్ శ్రీధర్,రత్నం రాజం,బండారి శంకర్,గుండా ప్రశాంత్,శనిగారపు రాజేందర్,కలువల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరైన మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే నాయిని





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ లోని కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉత్సవాలలో పాల్గొని, హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బీయాబానీ (ర.అ) దర్గాను సందర్శించారు. మంత్రి తో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి కుస్రో పాషా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమృత్ 2.0పనులు వేగవంతం చేయాలి...

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



(లోకల్ గైడ్):ప్రజలకు త్రాగునీళ్ళు అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0పనులను తహసిల్దార్ కృష్ణ,మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్,తహసిల్దార్ కృష్ణలతో కలిసి సందర్శించి వార్డులు,ల్యాబ్,మందుల నిల్వలు,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటు ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు.అవసరమైన



మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వార్డులు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499